www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
గురువారం 24, ఏప్రిల్ 2025 | సంపుటి : 15 | సంచిక : 180 | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00
Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : యం.దాస్
akshithanews akshithatelugudaily




# పాతోళ్లకే పదవులు

## దుమ్మా కొట్టినోళ్లపై వేటు
## గుజరాత్ మోడల్ గా సంస్థాగతం
## పీసీసీ అబ్జర్వర్ల సమావేశంలో మీనాక్షి నటరాజన్





వార్త 8లో

కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జ్ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారం గాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితో పాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు- పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు.



## బాధిత కుటుంబాలకు
# ఓదార్పు
## అండగా ఉంటామన్న అమిత్ షా

పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతక ముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు.

వార్త 2లో



# ఉగ్రవాదులను ఊరికే వదలం

## తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు
## ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్

వార్త 2లో

:జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

## ఓటు హక్కు వినియోగించుకున్న 66 మంది
## 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు



వార్త 2లో

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు.



## జనతా గ్యారేజ్‌లా
# తెలంగాణ భవన్

- బాధితులకు అండగా గులాబీ జెండా
- రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్
- కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి

వార్త 2లో

తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు.

# కొత్త లోగోను ఆవిష్కరించిన హైడ్రా

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నగరంలోని ప్రభుత్వ స్థలాలు, చెరువుల పరి రక్షణకు కృషి చేస్తున్న హైడ్రా.. ఇకపై కొత్త లోగోతో తన కార్యకలాపాలను కొనసాగించనుంది. ఇన్నాళ్లు ఈవీడీఎం లోగోతోనే ప్రజ ల్లోకి వచ్చిన హైడ్రా.. తాజాగా లోగోను మా ర్చింది. హైదరాబాద్ నగరాన్ని సూచిస్తూ హెచ్(ఐ) అక్షరంపై నీటి బొట్టు ఉన్న లోగోను రూపొందించింది. జల సంరక్షణ చేపడుతూనే నగరాన్ని విపత్తుల నుంచి రక్షించుకుందామని సూచిస్తూ కొత్త లోగోను తీర్చిదిద్దారు. ఈ లో గోను అధికారికంగా ఆమోదించిన హైడ్రా కమిషనర్ రంగనాథ్.. హైడ్రా కార్యాలయంతోపాటు- సిబ్బంది యూనిఫాం, వాహ నాలపై కొత్త లోగోను ముద్రించాలని సిబ్బంది ని ఆదేశించారు.




# ఎన్నికల కేసు కొట్టివేతకు రేవంత్ పిటిషన్

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నాంపల్లి ప్రజా ప్రతినిధుల కోర్టులో విచారణలో ఉన్న కేసు కొట్టివేయాలని పిటిషన్‌లో కోరారు. గతేడాది ఎన్నికల ప్రచారంలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెంలో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ రెడ్డి చేసిన ప్రసంగంపై భాజపా నేత కాసం వెంకటేశ్వర్లు పరువు నష్టం దావా వేశారు. భాజపాకు పరువు నష్టం కలిగేలా రేవంత్ రెడ్డి మాట్లాడారంటూ ఫిర్యాదు చేశారు. కాసం పిటిషన్‌ను విచారణకు స్వీకరించిన ప్రజాప్రతినిధుల కోర్టు.. విచారణలో భాగంగా సాక్షుల వాంగ్మూలం నమోదు చేసింది. భాజపా మళ్లీ అధికారంలోకి వస్తే రిజర్వేషన్లు రద్దు చేస్తుందని రేవంత్ రెడ్డి ఎన్నికల సమయంలో చెప్పారని కాసం తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

# మీనాక్షి నటరాజన్‌తో రాజగోపాల్ భేటీ

## జానారెడ్డిపై వ్యాఖ్యలకు వివరణ ఇచ్చినట్లు సమాచారం



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

గాంధీ భవన్‌లో ఇంఛార్జి మీనాక్షి నటరాజన్‌తో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి బుధవారం భేటీ అయ్యారు. వారం క్రితం జానారెడ్డిపై ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేసిన సంగతి తెలిసిందే. తనకు మంత్రి పదవి రాకుండా మాజీ మంత్రి జానారెడ్డి ధృతరాష్ట్రుడి పాత్ర పోషిస్తున్నాడంటూ తీవ్ర వ్యాఖ్యలే చేశారు అయితే, జానారెడ్డి ఎపిసోడ్‌పై రాజగోపాల్‌రెడ్డి.. బుధవారం స్పందించారు. 'జానారెడ్డి అంటే నాకు గౌరవం. ఆయన మా పార్టీ సీనియర్ నేత. జానారెడ్డి రాసిన లెటర్‌పై ఒక సభలో మాట్లాడాను. మంత్రి పదవి పార్టీ తీసుకోవాల్సిన నిర్ణయం అంటూ రాజగోపాల్‌రెడ్డి చెప్పుకొచ్చారు. కాగా, మంత్రి వర్గ విస్తరణపై సీఎం రేవంత్‌రెడ్డి గట్టి హెచ్చరికలే చేశారు. పార్టీ లైన్ దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు వార్నింగ్ ఇచ్చారు. సీఎల్పీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పదవులు ఎవరికి ఇవ్వాలనేది అధిష్టానం చూసుకుంటుంది. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం. ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు. అలా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువ. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలే ఇబ్బందులు ఎదుర్కుంటారు' అంటూ రేవంత్ తేల్చి చెప్పారు. మంత్రివర్గ విస్తరణపై అధిస్థానం నిర్ణయమే ఫైనల్.

# ఉగ్రవాదులను ఊరికే వదలం

### తగిన మూల్యం చెల్లించుకోక తప్పదు

### ఘాటుగా హెచ్చరించిన రాజ్‌నాథ్ సింగ్

**న్యూఢిల్లీ అక్షిత ప్రతినిధి :**

:జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో పర్యటకులపై జరిగిన ఉగ్రదాడి ఘటనకు బదులు తీర్చుకుంటామని కేంద్ర రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భారత్‌పై కుట్ర పన్నుతున్న వారిని ఊరికే వదలబోమన్నారు. దాడికి భారత్ గట్టిబదులిస్తుందని ఉగ్రవాదులను హెచ్చరించారు. పహల్గాం ఉగ్రదాడి పిరికిపంద చర్యగా అభివర్ణించారు. ఉగ్రదాడిలో అమాయకులు ప్రాణాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనేది భారత్ విధానమని.. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారని పేర్కొన్నారు. తమ కుటుంబసభ్యులను కోల్పోయిన బాధిత కుటు–ంబాలకు కేంద్ర ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు. దాడికి పాల్పడిన వారిని..కుట్ర పన్నిన వారిని బయటకు లాగి, తగిన బుద్ధి చెబుతామని అన్నారు. పహల్గాం ఘటనకు సంబంధించిన విషయాలు, శ్రీనగర్‌లో భద్రతా చర్యలు వంటి వాటి గురించి ఆయన ఆర్మీ చీఫ్ జనరల్ ఉపేంద్ర ద్వివేది, నేవీ చీఫ్ అడ్మిరల్ దినేశ్ త్రిపాఠితో చర్చలు జరిపిన అనంతరం ఈ వ్యాఖ్యలు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరగనున్న భద్రతా వ్యవహారాల కేబినెట్ కమిటీ– సమావేశంలోనూ ఆయన పాల్గొననున్నారు. కశ్మీర్‌లో మినీ స్విట్జర్లాండ్‌గా పేరొందిన పహల్గాం సమీప బైసరన్ లోయలో ఉగ్రవాదులు మంగళవారం భీకర దాడికి పాల్పడిన సంగతి తెలిసిందే. మధ్యాహ్నం 3 గంటల సమయంలో సైనిక దుస్తుల్లో వచ్చిన ఉగ్రవాదులు పర్యటకులను చుట్టు–ముట్టి.. అతి సమీపం నుంచి కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 28 మంది ప్రాణాలు కోల్పోగా.. పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం అడవుల్లోకి పారిపోయిన ఉగ్రవాదుల కోసం భద్రతా బలగాలు ముమ్మర గాలింపుచర్యలు చేపట్టాయి.

# ప్రశాంతంగా ముగిసిన ఎమ్మెల్సీ ఎన్నిక

### ఓటు హక్కు వినియోగించుకున్న 66మంది

### 25న కౌంటింగ్‌కు ఏర్పాట్లు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

హైదరాబాద్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా ముగిసింది. మొత్తం 77.56 శాతం ఓటింగ్ నమోదు అయ్యింది. 66 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం కార్పొరేటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. అలాగే 22 మంది బీజేపీ, కాంగ్రెస్, ఎంఐఎం ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు ఈ ఎన్నికలో ఓటు వేయగా.. బీఆర్ఎస్ మినహా అన్ని పార్టీల ఎక్స్ అఫీషియో, కార్పొరేటర్లు ఓటింగ్‌లో పాల్గొన్నారు. బుధవారం ఉదయం 8 గంటలకు పోలింగ్ ప్రారంభమవగా.. సాయంత్రం 4 గంటలకు ముగిసింది. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో రెండు పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం ఓటర్ల సంఖ్య 112 మంది ఉన్నారు. వీరిలో 31 మంది ఎక్స్ అఫీషియో సభ్యులు ఓటు– వేసేందుకు భవన నిర్వహణ విభాగం గదిలో పోలింగ్ కేంద్రాన్ని ఏర్పాటు– చేయగా.. 81 మంది కార్పొరేటర్ల కోసం లైబ్రరీ హాల్‌లో ఓటు– వేసేందుకు ఏర్పాట్లు– చేశారు. ఈ నెల 25న జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో కౌంటింగ్ జరుగనుంది. గత 22 ఏళ్లుగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎన్నికలు ఏకగ్రీవం అవుతూ వస్తోంది. అయితే 22ఏళ్ల తర్వాత తొలిసారిగా హైదరాబాద్ లోకల్ బాడీ ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరిగింది. ఈ ఎన్నికల్లో బీజేపీ, ఎంఐఎం పార్టీలు పోటీ– చేస్తున్నారు. ఎంఐఎం అభ్యర్థిగా మీర్జా రియాజ్ ఉల్ హాసన్, బీజేపీ అభ్యర్థిగా గౌతమ్ రావు బరిలోకి దిగారు. ఎన్నిక నేపథ్యంలో జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం వద్ద భారీగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశారు. దాదాపు 200 మీటర్ల నుంచే రాకపోకలను పూర్తిగా నిలిపివేశారు. జీహెచ్ఎంసీ కార్యాలయం చుట్టూ బారికేడ్లను ఏర్పాట్లు– చేశారు. దాదాపు 500 మంది పోలీసులతో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు– చేశారు. దాదాపు 22 సంవత్సరాల తరువాత జరుగుతున్న ఈ ఎన్నికకు కోసం ఎన్నికల అధికారులు కూడా కట్టు–దిట్టమైన ఏర్పాట్లు– చేశారు. ఈరోజు జీహెచ్ఎంసీ కార్యాలయానికి సెలవు ప్రకటించారు. ఈనెల 25న ఉదయం 10 గంటల నుంచి కౌంటింగ్ ప్రారంభంకానుంది.

# జనతా గ్యారేజ్‌లా తెలంగాణ భవన్

### బాధితులకు అండగా గులాబీ జెండా

### రజతోత్సవ వేడుక ఏర్పాట్లను పరిశీలించిన కేటీఆర్

### కాశ్మీర్ ఉగ్రదాడి మృతులకు నివాళి

**వరంగల్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ భవన్ ఒక జనతా గ్యారేజ్‌లా మారిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. బాధితులకు అండగా నిలిచేది గులాబీ జెండా ఒక్కటే అని తెలిపారు. వరంగల్ జిల్లా ఎల్కతుర్తిలో ఈ నెల 27వ తేదీన బీఆర్ఎస్ రజతోత్సవ సభ ఏర్పాట్లను కేటీఆర్ పరిశీలించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడి ఘటనలో మరణించిన భారతీయులకు సభా ప్రాంగణం వద్ద రెండు నిమిషాల పాటు నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు ఒక ఉద్యమ సంస్థగా ఏర్పడి.. బోధించు, సమీకరించు, పోరాడు అనే ప్రజాస్వామ్య పద్ధతిలో తెలంగాణను సాధించాలనే నినాదంతో పురుడు పోసుకుంటున్న సంస్థ టీఆర్ఎస్ అని తెలిపారు.హిమాలయాల స్థాయికి తెలంగాణను తీసుకొచ్చి పార్టీ బీఆర్ఎస్ అని అన్నారు. ప్రజలు ఇచ్చిన బాధ్యతను అద్భుతంగా నిర్వహిస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని తెలిపారు. దేశం మొత్తంలో గుర్తింపు తెచ్చుకున్న పార్టీ బీఆర్ఎస్ అని పేర్కొన్నారు. తెలంగాణ ప్రజల గుండె ధైర్యం గులాబీ జెండా అని చెప్పారు. రాష్ట్రంలో ఏ వర్గ ప్రజలకు కష్టమొచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని అన్నారు. జనతా గ్యారేజీ మాదిరిగా ప్రజల కోసం పనిచేస్తున్న పార్టీ బీఆర్ఎస్ అని వ్యాఖ్యానించారు. రాష్ట్ర ప్రజలందరూ గులాబీ జెండాకు జై కొడుతున్నారని చెప్పారు. రజతోత్సవ సభకు వరంగల్ వేదిక కావడం గర్వకారణమని కేటీఆర్ అన్నారు. ఎల్కతుర్తి సభకు వచ్చే వారికి ఎలాంటి ఇబ్బంది లేకుండా వెయ్యి ఎకరాల్లో పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు– చేశామని చెప్పారు. 30-40 వేల వాహనాలు వచ్చినా ఎలాంటి ఇబ్బంది ఉండదన్నారు. 10 లక్షల వాటర్ బాటిల్స్, మజ్జిగ ప్యాకెట్లు–, వెయ్యికి పైగా వైద్య బృందాలు, 20 అంబులెన్స్‌లు ఏర్పాటు చేశామని చెప్పారు. ఇంత చక్కటి ఏర్పాట్లు చేసిన ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంటు మీద నమ్మకం లేదని కేటీఆర్ అన్నారు. అందుకే సభ కోసం 200 జనరేటర్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేశారని తెలిపారు. ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులందరూ సభ ఏర్పాట్లను పరిశీలిస్తున్నారని పేర్కొన్నారు.



బీఆర్ఎస్ చరిత్రలోనే ఎల్కతుర్తి సభ భారీ బహిరంగ సభగా నిలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను చూడాలె... ఆయన మాట వినాలని ప్రజలు ఉర్రూతలు ఊగుతున్నారని అన్నారు. బండి ఎనక బండి గట్టి పద్ధతిలో పెద్ద ఎత్తున సూర్యాపేట రైతన్నలు వస్తున్నారని తెలిపారు. సభ కోసం 2వేల మంది వాలంటీ–ర్లు పనిచేస్తున్నారని పేర్కొన్నారు. ఈ నెల 27న 12796 గ్రామ పంచాయతీల్లో గులాబీ జెండాలు ఎగురవేయాలని పిలుపునిచ్చారు. కదం తొక్కిన ఉత్సాహంతో ఛలో వరంగల్ సభకు చేరుకుందామని అన్నారు. కాంగ్రెస్ అరాచక పాలనను వరంగల్ సభలో ఎండగడుదామని అన్నారు.11 ఏళ్లుగా బీజేపీ తెలంగాణకు అన్యాయం చేస్తుందని కేటీఆర్ విమర్శించారు. కేసీఆర్ సందేశాన్ని గులాబీ సైనికులు ప్రతి గ్రామానికి చేర్చాలని సూచించారు.

# బాధిత కుటుంబాలకు ఓదార్పు









## అండగా ఉంటామన్న అమిత్ షా

**శ్రీనగర్, అక్షిత ప్రతినిధి :**

పహల్గామ్ బాధిత కుటుంబాలతో శ్రీనగర్‌లో కేంద్ర మంత్రి అమిత్ షా భేటీ అయ్యారు. బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. అంతకముందు పహల్గామ్ మృతుల భౌతికకాయాలకు అమిత్ షా నివాళులర్పించారు. అమిత్ షా.. పహల్గామ్ సంఘటనాస్థలిలో పర్యటించారు. అమిత్ షా వెంట జమ్మూకశ్మీర్ లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఉన్నారు. ఇక భద్రతా దళాలు ఆ ప్రాంతాలను తమ స్వాధీనంలోకి తీసుకున్నారు. అంతేకాకుండా ఉగ్రవాదుల కోసం జల్లెడ పడుతున్నారు. పహల్గామ్ ఉగ్రవాద దాడిలో దాదాపు 8–10 మంది ఉగ్రవాదులు పాల్గొన్నట్లుగా గుర్తించారు. వీరిలో 5–7 మంది ఉగ్రవాదులు పాకిస్తాన్‌కు చెందినవారని అనుమానిస్తున్నట్లు– సమాచారం. దాడి చేసింది తామేనని ది రెసిస్టెన్స్ ఫ్రంట్(టీ–ఆర్ఎఫ్) ప్రకటించింది. ఈ ఉగ్రవాదులంతా కేవలం పురుషులను మాత్రమే టార్గెట్ చేసుకున్నారు. మహిళలు, పిల్లల్ని ఏమి చేయలేదు. వారి జోలికి కూడా రాలేదు. ఒకవేళ అడ్డొచ్చినా.. ఏమీ చేయలేదు. ఇక ముస్లిమా? కాదా? అని వివరాలు అడిగి తెలుసుకున్నాకే కాల్చారు. ఐడీ కార్డులో పేరు చూసి మరీ కాల్చేశారని ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. పర్యాటక కేంద్రమైన పహల్గామ్‌లో మంగళవారం మధ్యాహ్నం జరిగిన కాల్పుల్లో ఇద్దరు విదేశీయులు సహా 28 మంది మరణించారు. యూఏఈ, నేపాల్‌కు చెందిన ఇద్దరు విదేశీయులు ఉన్నట్లు స్థానిక అధికారులు తెలిపారు. ఇక ఈ ఉగ్ర దాడిని ప్రపంచ దేశాలు తీవ్రంగా ఖండించాయి. భారత్‌కు అండగా ఉంటామని అమెరికా, రష్యా, ఇజ్రాయెల్ ప్రకటించాయి. ఇక సౌదీ అరేబియా పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ.. ఉగ్ర దాడి వార్త తెలుసుకున్న వెంటనే హుటాహుటినా భారత్‌కు బయల్దేరి వచ్చేశారు. బుధవారం అత్యవసర కేబినెట్ సమావేశానికి పిలుపునిచ్చారు. భవిష్యత్ కార్యాచరణపై చర్చించనున్నారు.

# పేదోడికి సన్నబియ్యం బువ్వ ఆందించాలన్న ఆలోచన

### ప్రతి ఒక్కరూ ఇందుకు అర్హులు కావాలన్న లక్ష్యం

### లబ్ధిదారుడి ఇంట భోజనం చేసిన మంత్రి పొన్నం

**హుస్నాబాద్, అక్షిత ప్రతినిధి :**

పేదోళ్లు కూడా సన్నం బువ్వ తినాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. సిద్దిపేట జిల్లా కోహెడలో సన్న బియ్యం లబ్ధిదారు తలారి చంద్రయ్య ఇంట్లో మంత్రి పొన్నం, లెక్టర్ మనుచౌదరి, ఇతర అధికారులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... సన్న బియ్యం కార్యక్రమం చారిత్రాత్మక నిర్ణయమని, దేశంలో మన రాష్ట్రంలో మాత్రమే ఈ కార్యక్రమం జరుగుతుంద న్నారు. తెలంగాణను ఆదర్శంగా తీసుకొని మిగతా రాష్ట్రాల్లో రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేసేలా కేంద్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే తాను సంతోషిస్తామని అన్నారు. అయితే సన్న బియ్యం పంపిణీ ని రాద్ధాంతం చేసే ప్రయత్నం చేయొద్దు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు న్యాయం చేయాలనీ చాలా కార్యక్రమాలు కొనసాగిస్తుంది. ఎవరు హక్కుదారులు ఎవరు వాటదారులు అనే సందర్భం ఇది కాదు. సన్న బియ్యం తింటున్న ప్రజలకు ఇంకా ఏవిధంగా మేలు చేయాలనే ప్రభుత్వం ఆలోచన చేస్తుంది. ఒకవైపు సన్న బియ్యం మరోవైపు ఇందిరమ్మ ఇల్లు ,కొత్త రేషన్ కార్డులు ,200 యూనిట్ల ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, గురుకులాల్లో నాణ్యమైన భోజనం అందించడానికి మెస్ చార్జీలు ,కాస్మోటిక్ ఛార్జీలు పెంచాం , ఉద్యోగ నియామకాలు చేశాం, సన్న వడ్లకి 500 బోనస్, కాంగ్రెస్ ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలు చేపట్టిందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ మేరకు సన్న బియ్యం పథకం ఎలా ఉంది..? అని మంత్రి మల్లవ్వను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా తాము రేకుల గుడిసెలో నివాసం ఉంటున్నట్లు– చెప్పింది. మంత్రిని తమకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని కోరారు. ఈ మేరకు మల్లవ్వ మంచి భోజనం పెట్టిందన్న మంత్రి పొన్నం ప్రభాకర్ వారి కుంటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంను ఉగాది పండుగ సందర్భంగా ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సిద్దిపేట జిల్లా, కోహెడ మండల కేంద్రంలో సన్న బియ్యం పథకం లబ్ధిదారులతో భోజనం చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ ఈ పథకానికి సంబంధించి కొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. సన్న బియ్యం పథకం ప్రజల మంచి కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించిన చారిత్రాత్మక పథకంగా మారిందని, ఈ పథకం కింద, ప్రతీ పౌరుడికి కనీసం ఒకసారి సన్న బియ్యం తినేందుకు అవకాశం ఇవ్వడం ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమం తెలంగాణలో మాత్రమే జరుగుతున్నందున, అది దేశంలో ఇతర రాష్ట్రాల్ల ప్రేరణగా మారాలని మంత్రి పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి పౌరుడికీ సన్న బియ్యం పంపిణీ చేయాలని నిర్ణయించిందని, ఉగాది పండుగ నుండి ఈ కార్యక్రమం ప్రారంభించా మన్నారు. ఇది తెలంగాణ రాష్ట్రానికి ఒక గొప్ప పథకమని మంత్రి పొన్నం అన్నారు. తెలంగాణ ప్రభుత్వ సంక్షేమ పథకాలు మరింతగా ప్రజలకి చేరుకోవాలని, సన్న బియ్యం పథకంలోకి ప్రతీ పౌరుడికి చేరేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోరారు.జమ్మూ కాశ్మీర్ ఘటనపై కూడా మంత్రి పొన్నం ప్రభాకర్ స్పందించారు. ఈ ఘటన చాలా బాధాకరం. ఇది రాజకీయాలకతీతంగా మనం ఖండించాలని అన్నారు. ఆయన అభిప్రాయం ప్రకారం, ఈ ఘటనపై కేంద్ర ప్రభుత్వానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఈ తరహా సంఘటనలు పునరావృతం కాకుండా, కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలని మంత్రి కోరారు.



# ఉగ్రదాడి తీవ్రంగా కలచివేసింది

### భారత్ ఐక్యతను విచ్ఛిన్నం చేసే కుట్ర

### ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**అమరావతి, అక్షిత ప్రతినిధి :**

పహల్గాం సమీప బైసరన్ లోయలో జరిగిన ఉగ్రదాడి తనను తీవ్రంగా కలచివేస్తోందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ఉగ్రదాడి మృతుల కుటుంబాలకు జనసేన అధినేత ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం అని, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదని పేర్కొన్నారు. ఉగ్రదాడిలో మరణించిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు సంతాప దినాలను పాటిస్తుందని పవన్ కల్యాణ్ చెప్పారు. మంగళవారం మధ్యాహ్నం 3 గంటల సమయంలో బైసరన్ లోయలోకి సైనిక దుస్తుల్లో వచ్చిన ముష్కరులు.. పర్యాటకులపై కాల్పులు జరిపారు. ఈ ఘటనలో 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోగా, పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఉగ్రదాడిని ఖండిస్తూ మంగళగిరిలోని జనసేన కార్యాలయంలో పార్టీ జెండాను పవన్ కల్యాణ్ అవనతం చేశారు. 'పహల్గాంలో జరిగిన దాడి నన్ను తీవ్రంగా కలచివేస్తోంది. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. చనిపోయిన వారి గౌరవార్థం జనసేన పార్టీ తెలుగు రాష్ట్రాల్లో మూడు రోజుల పాటు– సంతాప దినాలను పాటిస్తుంది. పార్టీ జెండాను అవనతం చేస్తున్నాం. ఈ క్లిష్ట సమయంలో అందరం దృఢంగా ఉందాం, మన భారత ఐక్యతను ఉగ్రవాదం విచ్ఛిన్నం చేయలేదు. ఎప్పటి–కై–నా న్యాయమే గెలుస్తుంది. ఇలాంటి దారుణాలు మరలా జరగకుండా చూడాలి. భారత సాయుధ దళాలపై పూర్తి నమ్మకం ఉంది. సమష్టిగా మనం దీన్ని అధిగమిద్దాం, కలిసి కట్టుగా ఉందాం' అని పవన్ కల్యాణ్ టీ–÷–వట్ చేశారు.

# పోలీస్ సిబ్బందికి సమస్య వుంటే తన దృష్టికి తీసుకరండి





## సీపీ సన్ ప్రీత్ సింగ్

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బందికి శాఖపరమైన, వ్యక్తిగత సమస్య వుంటే తన దృష్టికి తీసుక రావాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సిబ్బందికి సూచించారు. అర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో వరంగల్ పోలీస్ కమిషనర్ బుధవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఆర్మడ్ రిజర్వ్ తో పాటు హెూంగార్డ్స్ పాల్గొన్న ఈ సమావేశం లో పోలీస్ కమిషనర్ ముందుగా సిబ్బంది శాఖపరమైన సమస్యలను అడిగి తెలుసుకోవడంతో పాటు, సిబ్బంది సమస్యల పరిష్కరం కోసం తీసుకోవాల్సిన చర్యలు పై పోలీస్ కమిషనర్ సంబంధిత పరిపాలన విభాగం అధికారులు అడిగి తెలుసుకోవడం తో పాటు త్వరితగతిన సమస్యలు పరిష్కరించాలని సీపీ అధికారులను అదేశించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ పోలీస్ విభాగంలో ఆర్మడ్ రిజర్వ్ సిబ్బంది చాలా కీలకమని, మీరందరు కీలకమైన విధులు నిర్వహిస్తున్నారని, కావున వ్యక్తిగత శ్రద్ధతో బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని, మీరు నిర్వహించే విధులపై ఫిర్యాదులు రావద్దని, మీకు అప్పగించిన విధులను సక్రమంగా నిర్వర్తించాలని. మీకు ఏదైనా సమస్య వుంటే ముందుగా మీ సంబంధిత అధికారుల దృష్టి కి తీసుక వెళ్లాలని, వీలైనంత వరకు సదరు అధికారులు సమస్య పరిష్కరించబడుతాయని. మీ సమస్యలు పరిష్కరించేందుకు సిబ్బందికి అందుబాటులో ఉంటానని పోలీస్ కమిషనర్ తెలిపారు. ఈ సమావేశంలో అదనపు డీసీపీలు రవి, సురేష్ కుమార్, ఏ.ఎస్పీ మనన్ భట్, ఏసీపీలు జితేందర్ రెడ్డి,నాగయ్య, పాల్గొన్నారు.

# భూ భారతి ఆర్.ఓ.ఆర్ పై అవగాహన





**వరంగల్, అక్షిత బ్యూరో:**

బుధవారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండల కేంద్రంలోని ఏ బి ఎస్ ఫంక్షన్ హాల్ లో భూ భారతి ఆర్ఓఆర్ రికార్డ్ ఆఫ్ రైట్స్ చట్టంపై నిర్వహించిన అవగాహన సదస్సులలో పాల్గొని ప్రసంగించిన లిజిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, వర్ధన్నపేట శాసనసభ్యులు కె ఆర్ నాగరాజ్ అనంతరం లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ చెక్కులు, కళ్యాణాలక్ష్మి చెక్కులను అందజేసిన కలెక్టర్ డాక్టర్ సత్య శారద, ఎమ్మెల్యే నాగరాజు.వివిధ శాఖల అధికారులు లబ్ధి దారులు పాల్గొన్నారు.

# ఉగ్రదాడిపై కేంద్రం తక్షణమే చర్యలు తీసుకోవాలి.

**వరంగల్, అక్షిత బ్యూరో:**



జమ్మూకాశ్మీర్ లోని పహేల్గామ్ లో ఉగ్రవాదులు జరిపిన దాడులు అమానుషమని యువజన కాంగ్రెస్ నాయకులు ఇసంపెల్లి క్రాంతి కుమార్ అన్నారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్రాంతి మాట్లాడుతూ ఉగ్రదాడి తనను తీవ్ర దిగ్బ్రాంతికి గురి చేసిందన్నారు. ముఖ్యంగా ఉగ్రదాడిలో 20మందికి పైగా మృతి చెందడం తీవ్రంగా కలిచివేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆర్టికల్ 370 ఎత్తివేత తరువాత జమ్మూకాశ్మీర్ అంతా ప్రశాంతంగా ఉందని ఎన్,డీ,ఏ ప్రభుత్వం చేస్తున్న ప్రచారం ఉట్టిదేనని ఈ ఘటనతో రుజువు అయిందన్నారు. సాధారణ పర్యాటక ప్రజలకు రక్షణ కల్పించలేని దుస్థితిలో ఉన్న బి.జె.పి ప్రభు త్వం ఎంతోకాలం మనుగడ సాగించలేదని ధ్వజమెత్తరు. ఉగ్రదా డిలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ తరపున ప్రగాఢమైన సానుభూతిని తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలి

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్**

**కొమురవెల్లి అక్షిత న్యూస్ :**

ఈ నెల 27వరోజు వరంగల్ లో నిర్వహించే బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను జయప్రదం చేయాలని విద్యార్థి,యువజన విభాగం పెద్ద ఎత్తున తరలి రావాలని కొమురవెల్లి బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ తెలిపారు. ఈ సందర్భంగా కొమురవెల్లి మండల కేంద్రంలో వారు మాట్లాడుతూ.జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి సూచన మేరకు వరంగల్ ఎల్కతుర్తి ఎక్స్ రోడ్డులో నిర్వహించే సభకి విద్యార్థి, యువజన విభాగం భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వవైఫల్యాలు తెలంగాణ ప్రజలకుఅర్థమయ్యాయన్నారు .యావత్ తెలంగాణ ప్రజలు కెసిఆర్ గురించి మాట్లాడుతున్నారు కెసిఆర్ సందేశం కోసం రాష్ట్ర ప్రజలంతా ఎదురు చూస్తున్నారు అని తెలిపారు. ప్రజలకు,విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదని మోసపూరితమైన పాలనను అందించడం లో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి విఫలం అయిందని విమర్శించారు. పెండింగ్ లో ఉన్న ఫీ రియంబర్స్మెంట్, గురుకుల పాఠశాలల్లో చనిపోయిన విద్యార్థులకు 50 లక్షల ఎక్సుగ్రేషియా ప్రకటించాలి. యువ వికాసం కింద విద్యార్థులకు 5 లక్షల విద్యా బరోసా కార్డ్ అందజేయాలిఅని తెలిపారు.ఈ కార్యక్రమంలో కొండ శ్రీధర్,గౌటె రవి,గజ్జె వెంకటేష్,ముక్కు విరాట్ బాబు,మహేందర్ యాదవ్, లింగంపల్లి అజయ్ కుమార్, మ్యాకల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



# భూభారతితో రైతులకు మేలు

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**మఠంపల్లి, ఏప్రిల్ 23 అక్షిత న్యూస్ :**

రైతులకి బహుళ ప్రయోజనాలు చేకూర్చేలా భూ భారతి చట్టం రూపొదించారాని సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం వి ఆర్ ఎస్ పంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి చట్టం -2025 పై అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ తెజస్ నంద్ లాల్ పవార్ ముఖ్య అతిధిగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నూతన భూభారతి చట్టం 2025 ద్వారా రైతులకు సులభతరమైన, న్యాయమైన సేవలు అందుతాయని అన్నారు.ఈ చట్టంలో ఉచిత న్యాయ సేవలు అందుబాటులో ఉన్నాయని తమ సమస్యను దరఖాస్తు చేసుకునే సౌకర్యం ఉందని వివిధ స్థాయిలలో నిర్ణీత సమయాలలో దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతుకు న్యాయం చేయడం జరుగుతుంది అని అన్నారు.భూముల సమస్య సులభంగా పరిష్కారం కోసం మార్పులు చేర్పులు (వికేంద్రీకరణ ) చేయడం జరుగుతుందన్నారు.గత ధరణి పోర్టల్ లలో రెవెన్యూ అధికారులకు ఏమాత్రం అధికారం అవకాశం లేకుండా ఉండేదని తెలిపారు. నూతన చట్టంలో అనేక సౌకర్యాలు కల్పించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వ ఆదేశానుసారం త్వరలో గ్రామసభలు నిర్వహించి రైతుల నుండి తమ సమస్యల వివరాలను సేకరించడం జరుగుతుందని తెలిపారు.భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారి, మండల సర్వేయర్లను నియమించుకోవడం కోసం సన్నాహాలు చేస్తుందన్నారు. తద్వారా క్షేత్రస్థాయిలో నూతన రికార్డుల నిర్వహణకు సులభతరంగా ఉంటుందని సూచించారు.అదనపు కలెక్టర్ పి రాంబాబు మాట్లాడుతూ గత ధరణి సమయాలలో రైతులు చిన్న చిన్న భూ విషయాలకు చాలా ఇబ్బందులు పడేవారని అట్టి సమస్యలను రెవెన్యూ అధికారుల దృష్టికి తెస్తే వారు ఏం చేయలేని పరిస్థితిలో ఉండేవారని గుర్తు చేశారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ఓఆర్ చట్టం 2025, ద్వారా రైతులకు సులభతరమైన న్యాయమైన సేవలు అందిస్తామన్నారు.రెవెన్యూ సదస్సుకు హాజరైన కొంతమంది రైతులు అడిగిన ప్రశ్నలకు కలెక్టర్ సమాధానాలు ఇచ్చి రానున్న గ్రామసభల ద్వారా తమ సమస్యలను లిఖితపూర్వకంగా ఇవ్వాల్సిందిగా తెలిపారు.సదస్సుకు హాజరైన రైతులు భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టం - 2025 మంచి నిర్ణయం అని రైతులు కొనియాడారు. ఈ సమావేశంలో ఆర్డీఓ శ్రీనివాసులు తహసీల్దార్ మంగా, ఎంపిడిఓ జగదీష్, డి టి బాలరాజు, పి ఎ సి ఎస్ చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య, వైస్ చైర్మన్ బాబు నాయక్, స్థానిక డిప్యూటీ తాసిల్దారులు, రెవిన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.





# అనుమతిలు లేని హెూర్డింగ్స్ పై హైడ్రా కొరడా...




**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

అనుమతి లేకుండా నిర్మించిన హెూర్డింగ్స్ ను తొలగించేందుకు హైడ్రా అధికారులు శ్రీకారం చుట్టారు,ఇందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం,కొంపల్లి పురపాలక లో అనుమతి లేకుండా నిర్మించిన భారీ హెూర్డింగ్స్ ను బాహుబలి లాంటి క్రేన్ తో హైడ్రా అధికారులు తొలగించారు,కొంపల్లి మున్సిపాలిటీ లో నాలుగు అనుమతి లేని భారీ హెూర్డింగ్స్ ను గుర్తించిన హైడ్రా అధికారులు దూలపల్లి లో ఇప్పటికే ఒకటి కూల్చివేయగా బుధవారం కొంపల్లి లోని పాలం మెడోస్ దగ్గర ఒకటి,దూలపల్లి స్టేట్ బ్యాంక్ ఎదురుగా నిర్మించిన మరో భారీ హెూర్డింగ్స్ గ్యాస్ కట్టర్స్,భారీ క్రేన్ సహాయంతో తొలగించారు,దూలపల్లి ప్రధాన రహదారితోపాటు,పాలం మెడోస్ ప్రాంతాలు నిత్యం రద్దీగా ఉండే ప్రదేశాలు కావడంతో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని చర్యలు తీసుకున్నట్లు హైడ్రా అధికారులు తెలిపారు...

# అమాయకులపై ఉగ్రవాదుల కాల్పులు క్షమించరాని నేరం

**కొమరవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్**

**కొమురవెల్లి అక్షిత న్యూస్:**

పహల్గాంలోని కాల్పుల ఘటనపై తీవ్ర ఆవేదన

కాల్పుల్లో మృతి చెందిన వారికి ప్రగాఢ సానుభూతి



జమ్మూ కశ్మీర్ పహల్గాంలోని బైసరన్ మైదాన ప్రాంతంలో మంగళవారం ఉగ్రవాదులు కాల్పులకు తెగబడిన ఘటనపై కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహదేవుని శ్రీనివాస్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.ఇది క్షమించారని నేరమని ఆయన పేర్కొన్నారు. అమాయక భారత పర్యటకులను పొట్టన పెట్టుకున్న ఉగ్రవాదులను వెంటనే సైనికులు పట్టుకొని ప్రజలు చూస్తుండగానే బహిరంగ ప్రదేశాల్లో ఉరితీసి చంపాలని డిమాండ్ చేశారు. భారతదేశం ఎంతో శాంతిని సర్వమత సౌభ్రాతృత్వాన్ని ప్రదర్శిస్తుంటే, కొన్ని విదేశీ శక్తులు భారత్ పై పగతో రాజకీయంగా ఏం చేయలేక ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడుతుండడం సిగ్గుచేటని అన్నారు.ఇలాంటి ఘటనలతో భారత్ ఆత్మస్థైర్యం దెబ్బ తీయలేరని.ప్రతి పౌరుడు పంజా బిగించి ఉగ్రవాదుల భరతం పట్టేందుకు భారత్ సిద్ధంగా ఉందన్నారు. రక్తపాతంతో రాజకీయాలను శాసించలేరని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. భారత్ లో ఉగ్రవాదుల చొరబాటును వెంటనే నిర్మూలించాలని, ఉగ్రవాదులను గుర్తించి వారిని ఏరి పారేయాలని సూచించారు. భారత్ ఎంతో సంయమంతో ప్రపంచంలోని ఒక గొప్ప శాంతి దేశంగా వర్ధిల్లుతుందని దీనిని దెబ్బతీయాలని కొన్ని దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నయని ఇలాంటి వారి ఆటలు కొనసాగనివ్వవద్దని పేర్కొన్నారు. ఉగ్రవాదుల చేతిలో హతమైన భారత ప్రజలు మరియు పర్యాటకుల ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ట్రంప్ సుంకాల దాడిపై ఇండియా ఎలా స్పందించాలి?

## సంపాదకీయం...

**తాను ప్రతిపాదించిన సుంకాల హెచ్చింపును ట్రంప్ 90 రోజులపాటు వాయిదా వేశాడు. ఇండియా, ఇతర దేశాలు వెంటనే ట్రంప్ సుంకాల దాడికి స్పందించనవసరం లేదనుకున్నా, 90 రోజుల తర్వాతనైనా స్పందించాలి కదా. ఇదేమీ ముగిసిపోయిన కథ కాదు. తనకు నచ్చిన విధంగా నడుచుకోని ఏ దేశం మీదనైనా సుంకాలను అధికంగా విధిస్తానని ట్రంప్ బెదిరిస్తున్నాడు. అమెరికా ఆధిపత్యాన్ని చెలాయించడానికి సుంకాల పెంపును ఒక ఆయుధంగా వాడుతున్నాడు. మరోపక్క అలా పెంచిన సుంకాల ద్వారా తన దేశంలో ఉత్పత్తి కార్యకలాపాలను పెంచుకోడానికి, అమెరికా వ్యాపార లోటును తగ్గించుకోడానికి ప్రయత్నిస్తున్నాడు. మనం ఇప్పుడు ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థలో ఒక కొత్త దశను చూస్తున్నాం. పరిస్థితి అంతా సజావుగానే ఉన్నట్టు ఇండియా వంటి దేశాలు గనుక నటించడానికి పూనుకుంటే అంతకన్నా అర్ధం లేని విషయం ఇంకొకటి ఉండదు. ఇక్కడ విధానాలను యథావిధిగా కొనసాగించేద్దాం అని ఇండియా భావిస్తున్నట్టు ఉంది.**



ఇప్పుడు కొనసాగిస్తున్న విధానాలు దేశంలోని శ్రామిక ప్రజానీకానికి చాలా కష్టాలను తెచ్చిపెట్టాయి. ఆ విధానాలు చాలా బ్రహ్మాండంగా ఉన్నాయి అనుకున్న రోజుల్లోనే శ్రామిక ప్రజలు చాలా కష్టాలు పడ్డారు. ఇప్పుడు తాజా పరిస్థితిలో కూడా ఆ విధానాలనే కొనసాగిస్తే దాని వలన వారు మరింత ఎక్కువగా కష్టాలపాలౌతారు. అంతేగాక, అమెరికన్ సామ్రాజ్యవాద పెత్తనానికి మనం మరింతగా తలొగ్గవలసి వస్తుంది."యథావిధిగా వ్యాపారం" అంటే ప్రపంచ మార్కెట్ వేగంగా విస్తరిస్తోందని, దాని నుండి పూర్తి ప్రయోజనాన్ని పొందడానికి ఇండియా వంటి దేశాలు తమ ఆర్థిక వ్యవస్థలను నిబంధనలు లేని స్వేచ్ఛా వ్యాపారానికి అనుమతించాలని, ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ మీద నియంత్రణ కొనసాగించకూడదని అర్ధం. నయా ఉదారవాద విధానాలను ప్రవేశ పెట్టిన సమయంలో చెప్పినది ఇదే. ఈ వాదన శుద్ధ తప్పు, అమెరికాలో హౌసింగ్ బుడగ పేలిపోయినప్పుడే ఆ సంగతి స్పష్టం అయిపోయింది. ఇప్పుడు ట్రంప్ ప్రదర్శిస్తున్న తెంపరితనం స్వేచ్ఛా వ్యాపారం అనేది వొట్టి బోగస్ వాదన అని మరీ స్పష్టంగా తేల్చేసింది. నయా ఉదారవాద విధానాలు భారతదేశ ప్రజానీకపు జీవితాలకు, మన దేశ స్వాతంత్ర్యానికి వినాశనకరంగా పరిణమించాయన్న వాస్తవాన్ని ఇప్పుడైనా గ్రహించకపోవడం అంటే అది చాలా ప్రమాదకరం.నయా ఉదారవాద విధానాలను బలపరుస్తున్న కొందరు వాదిస్తున్న తీరు ఇలా ఉంది: ఇప్పుడు అమెరికా, చైనాల నడుమ సుంకాల యుద్ధం నడుస్తోంది గనుక, ఇకముందు కాలంలో వారిద్దరి మధ్యా వాణిజ్యం కొనసాగే అవకాశం లేదు కనుక, అమెరికాతో వాణిజ్యం నడపడానికి చైనా స్థానాన్ని భారతదేశం తీసుకోవాలి. ఈ వాదనను మాట వరసకు ఒప్పుకుందాం. ఇప్పుడు అమెరికాతో వాణిజ్యాన్ని నడపాలంటే మన దేశం ట్రంప్‌ను సంతృప్తిపరచాలి. అప్పుడు మన దేశం నుండి ఎగుమతులు అమెరికాకు తాత్కాలికంగానైనా పెరగవచ్చు. అయితే, ఇప్పుడు ట్రంప్ సాగిస్తున్న యుద్ధం చైనాను తన వాణిజ్య భాగస్వామిగా ఉండకుండా చేయడానికి కాదు. అమెరికాకు వాణిజ్యంలో ప్రస్తుతం ఉన్న లోటును తగ్గించుకోవడం ట్రంప్ లక్ష్యం. అంటే తాత్కాలికంగా చైనాకు బదులు మనం అమెరికాతో సాగించే వాణిజ్యం ఎంతో కాలం పాటు కొనసాగే అవకాశం లేదు.అయినప్పటికీ, తాత్కాలికంగానైనా ప్రయోజనం పొందాలంటే మనం చైనా స్థానాన్ని ఆక్రమించడానికి తాపత్రయపడే ఇతర దేశాలతో పోటీ పడాలి. ఆ దేశాలతో పోటీ పడి మన రూపాయి విలువను తగ్గించుకోవాలి. ఇప్పటికే మన రూపాయి మారకపు విలువ క్షీణిస్తోంది. అది మరింత హీన స్థాయికి చేరుతుంది. అది కూడా మనం ట్రంప్ విధించిన అధిక సుంకాలకు ప్రతిస్పందించకుండా ఉన్నప్పుడు మాత్రమే. అంటే అమెరికా నుండి వచ్చే దిగుమతుల మీద మనం సుంకాలను పెంచకుండా ఉండాలి. ట్రంప్ మాత్రం తాను పెంచిన సుంకాలను అలాగే కొనసాగిస్తాడు. దీనివలన మన రూపాయి మారకపు విలువ మరింత పడిపోతుంది. మన నయా ఉదారవాద సమర్ధకుల సలహాను పాటిస్తే జరిగేది ఇదే.రూపాయి మారకపు విలువ తగ్గిపోతే దాని ఫలితంగా కార్మికుల నిజవేతనాలు పడిపోతాయి. దీనిని ఒక తేలికపాటి ఉదాహరణతో వివరించవచ్చు: ఒక దేశం రూ.220 విలువగల సరుకులను ఉత్పత్తి చేసిందనుకుందాం. అందులో దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్స్ విలువ రూ.100 అని, కార్మికుల వేతనాల ఖర్చు రూ.100 అని, రూ.20 పెట్టుబడిదారుడికి మిగిలే లాభం అని అనుకుందాం. ఇప్పుడు రూపాయి మారకపు విలువ 10 శాతం తగ్గిందనుకుంటే దాని ఫలితంగా దిగుమతి చేసుకున్న ఇన్‌పుట్స్ విలువ రూ.110 అవుతుంది. కార్మికుల నిజవేతనాల స్థాయిగాని, పెట్టుబడిదారుడి లాభం స్థాయిగాని యథాతథంగా కొనసాగితే అప్పుడు కార్మికుల వేతనాలు రూ.110, పెట్టుబడిదారుడి లాభం రూ.22 అవుతాయి. అప్పుడు ఉత్పత్తి అయిన సరుకు విలువ రూ.242 అవుతుంది. ఇది అంతకు ముందు ఉన్న విలువ కన్నా 10 శాతం ఎక్కువ. అయితే ఈ సరుకు విలువ డాలర్లలో లెక్కించినప్పుడు గతంలో ఎంత రేటు ఉండేదో ఇప్పుడూ అంతే ఉండాలి. అలా ఉండాలంటే పెట్టుబడిదారుడి లాభం వాటా కాని, కార్మికుల వేతనాల వాటా కాని లేదా రెండూ కాని తగ్గాలి. పెట్టుబడిదారీ సమాజంలో లాభం ఎంత ఉండాలనేది నిర్ణయించుకునేది పెట్టుబడిదారుడే. కనుక తన లాభాన్ని తగ్గించుకోడు. ఇక మిగిలింది కార్మికుల వేతనాలు మాత్రమే. వాటిని కార్మికులు నిర్ణయించగలిగే స్థితి లేదు. అందుచేత అనివార్యంగా కార్మికుల నిజ వేతనాలు తగ్గిపోతాయి. అదే సుంకాల విషయంలోనైతే వాటిని కొన్ని ఎంపిక చేసిన సరుకుల మీద మాత్రమే విధిస్తారు కనుక దిగుమతి చేసుకునే ఇన్‌పుట్స్ మీద సుంకాలను పెంచకపోతే కార్మికుల వేతనాలు తగ్గకపోవచ్చు.నయా ఉదారవాద సమర్ధకులు ట్రంప్ సుంకాలను పెంచినా, మనం పెంచకుండా ఉండాలని, మన రూపాయి మారకపు విలువను తగ్గించుకుని వాణిజ్యాన్ని కొనసాగించాలని అంటున్నారు. అంటే వీరు పరోక్షంగా కార్మికుల నిజవేతనాలను మరింత తగ్గించాలని సూచిస్తున్నారన్నమాట. ట్రంప్ విధించే అధిక సుంకాలకు మూల్యం కార్మికులు చెల్లించాలని వీరంటున్నారు. ట్రంప్ మొత్తంగానే తన దిగుమతులను తగ్గించుకుని తన దేశంలోనే ఉత్పత్తులను పెంచుకోవాలని అనుకుంటున్నది ఆచరణ రూపం దాల్చితే%ా%మనం రూపాయి మారకపు విలువను తగ్గించుకున్నప్పటికీ, మన దేశం నుండి ఎగుమతులు పెద్దగా పెరిగేది ఏమీ ఉండదు. అంటే ఉపాధి అవకాశాలు అదనంగా కలిగేవి ఏమీ ఉండవు. స్పెక్యులేటర్లు ముందుగానే మన దేశం నుండి తమ సంపదను వేరే ప్రాంతాలకు తరలించడం మొదలుపెడతారు. దానివలన రూపాయి విలువ మరింత పడిపోతుంది.

# అక్రమనిర్మాణాల పై రెవెన్యూ అధికారులు. కూల్చివేతలు..

### కూల్చిన చోటే నిర్మాణాలు చేపడితే కేసులు నమోదు చేస్తాం తాసిల్దార్..



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

ప్రభుత్వ భూములను ఆక్రమించి అక్రమనిర్మాణాలు చేపడితే కఠిన చర్యలు తప్పవని దుండిగల్ గండిమైసమ్మ, మండల తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ హెచ్చరించాడు,గండిమైసమ్మ,దుండిగల్ మండల పరిధిలోని సర్వే నంబర్ 120 లో అక్రమనిర్మాణాలు చేపట్టడంతో సోమవారం ఆర్ ఐ అన్వేష్ ఆధ్వర్యంలో రెవెన్యూ సిబ్బంది జితేందర్,యస్వంత్ తదితరులు సాయి పూజ కాలనీ మజీద్ పక్కన కూల్చివేతలకు వెళ్లగా అక్రమనిర్మాణదారుడు అడ్డుకోవడమే కాకుండా సిబ్బందిని దూషించడంతో అదే రోజు సదరు నిర్మాణదారునిపై దుండిగల్ పోలీస్ స్టేషన్ లో ఆర్ ఐ అన్వేష్ ఫిర్యాదు చేశాడు,మంగళవారం ఆర్ ఐ అన్వేష్ ఫిర్యాదు కాపీని వాపస్ తీసుకున్నాడన్న సమాచారం సోసెల్ మీడియాలో వైరల్ కావడంతో ఆర్ ఐ పై ఉన్నతాధికారులు సీరియస్ అయినట్లు సమాచారం,మండల తహసీల్దార్ ఆదేశాలతో ఆర్ ఐ తన సిబ్బందితో వెళ్లి మసీద్ పక్కన నిర్మించిన నిర్మాణంతోపాటు,సర్వే నంబర్ 120/11 ట్రైబల్ వెల్ఫేర్ వసతి గృహాలకు కేటాయించిన ల్యాండ్ లో 300 గజాలు ఆక్రమించి నిర్మించిన ప్రహరీ గోడను,చంద్రశేఖర్ రెడ్డి నగర్ ప్రభుత్వ భూమిలో నిర్మించిన రెండు రూములు,బెస్మేట్ ను జేసిబితో కూల్చివేశారు,తహసీల్దార్ సయ్యద్ అబ్దుల్ మతీన్ ను వివరణ కోరగా సిబ్బందిని దూషించగా అక్రమనిర్మాణదారునిపై ఫిర్యాదు చేశామన్నారు,అక్రమనిర్మాణాలు చేపడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేదిలేదన్నాడు..



# దళారులను నమ్మి మోసపోవద్దు....

### రామవరం దివిటిపెల్లి లో దాన్యం కొనుగోలు కేంద్రాలు ఘనంగా ప్రారంభం..

### మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య..

### రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది..



**అక్షిత న్యూస్, వర్ధన్నపేట్ :**

వరంగల్ జిల్లా వర్ధన్నపేట్ మండలం రామవరం.దివిటిపెల్లి గ్రామాల్లో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన యాసంగి దాన్యం కొనుగోలు కేంద్రాలను వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పిఎసిఎస్ చైర్మన్ కన్నయ్య ప్రారంభించారు.ఈ సందర్భంగా. మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధరతో పాటు, సన్నాలకు బోనస్ కూడా పొందాలని మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య మరియు పిఏసిఎస్ చైర్మన్ కన్నయ్య సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఏర్పాటుచేయబడిన ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలుకు దొడ్డు రకం ధాన్యానికి 2300/- లకు అదేవిధంగా సన్న రకం ధాన్యాన్ని 2320/- కు కొనుగోలు చేయడంతో పాటు సన్నాలకు క్వింటాలుకు 500/- బోనస్ కూడా రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది కావున రైతులెవ్వరు మధ్యదళారులకు అమ్ముకోని మోసపోవద్దు ఐకెపి కొనుగోలు కేంద్రాల్లోనే రైతులు ధాన్యం అమ్ముకోవాలని సూచించారు.ఐకెపి కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తేమశాతం 17% ఉండే విధంగా చూడాలని అలాగే 41 కేజీలతో మాత్రమే రైతుల నుంచి ఐకెపి కొనుగోలుదారులు కాంటాలు నిర్వహించాలని సూచించారు. 41 కేజీల కంటే అధిక తూకంతో కాంటాలు నిర్వహించిన వారిపై చర్యలు తీసుకుంటామని సూచించారు.రైతులు ధాన్యం విక్రయించిన అనంతరం వాటిని తడవకుండా చూసుకునే బాధ్యత ఐకెపి కొనుగోలుదారులదేనని వారు అన్నారు. అదేవిధంగా ఖరీదు చేయబడిన ధాన్యాన్ని ఐకెపి కేంద్రాలు ఎప్పటికప్పుడు లిఫ్ట్ చేసి గోదాములకు తరలించాలని సూచించారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల వద్ద మౌలిక వసతులు కూడా ఏర్పాటు చేయాలని సూచించారు.అదేవిధంగా రాష్ట్రంలోని 43 లక్షల మంది రైతులకు 22 వేల కోట్ల రూపాయలతో 2 లక్షల రూపాయల వరకు రైతు రుణమాఫీని చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. రాష్ట్రంలో ఉన్న 90 లక్షల తెల్ల రేషన్ కార్డు కుటుంబాలకు చౌక ధరల దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వంపై మూడు వేల కోట్ల రూపాయల భారం పడుతుంది. అయినను పేదలకు సన్న బియ్యం పంపిణీ చేయడం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకుందని తెలిపారు ఈ కార్యక్రమములో కాంగ్రెస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు



సత్యం,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆబిడి రాజ్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్ కర్ర మాలతి రెడ్డి,జిల్లా నాయకులు పోషాల.వెంకన్న గౌడ్,కర్ర ప్రశాంత్ రెడ్డి,యాకూబ్ రెడ్డి,శ్రీనివాస్ రెడ్డి,బుచ్చి రెడ్డి, ఎస్సీ సెల్ మండల ఆధ్ అధికార ప్రతినిధి కంధిక ఎల్లాస్వామి,సుధాకర్ గౌడ్,గజ్జెల రామచంద్రు,గజ్జెల సోమన ర్సయ్య,దుబ్బ రమేష్ తదితరులు పాల్గొన్నారు...

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# ఆట



# ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో ఢిల్లీ

**అక్షిత ప్రతినిధి :**

ఈ సీజన్‌లో అత్యంత విజయవంతమైన జట్టుగా ఢిల్లీ క్యాపిటల్స్ దూసుకెళ్తోంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను చిత్తుగా ఓడించి మరో ఘన విజయాన్ని ఢిల్లీ ఖాతాలో వేసుకుని ప్లేఆఫ్స్ రేసులో ముందంజలో నిలిచింది.అంచనాలకు మించి రాణిస్తూ అత్యంత విజయవంతమైన జట్టుగా ఈ సీజన్‌లో గుర్తింపు పొందుతున్న ఢిల్లీ క్యాపిటల్స్ మరో విజయాన్ని ఖాతాలో వేసుకుంది. లక్నో సూపర్ జియాంట్స్‌ను ఢిల్లీ మట్టికరిపించింది. అతి తక్కువ స్కోర్ నమోదైన మ్యాచ్‌ను సునాయాసంగా ఢిల్లీ మ్యాచ్‌ను చేజిక్కించుకుంది. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో ఢిల్లీకి కీలక విజయం దక్కింది. లక్నోను 13 బంతులు మిగిలి ఉండగానే 8 వికెట్ల తేడాతో ఢిల్లీ మ్యాచ్‌ను కైవసం చేసుకుంది.టాస్ ఓడి మొదట బ్యాటింగ్‌కు దిగిన లక్నో సూపర్ జియాంట్స్ అతికష్టంగా 159 పరుగులు చేసింది. అది కూడా ఆరు వికెట్ల నష్టానికి కావడం గమనార్హం. ఐడెన్ మర్‌క్రమ్, మిచెల్ మార్ష్ మినహా మిగతా బ్యాటర్లు భారీ స్కోర్ చేయలేకపోయారు. 33 బంతుల్లో 2 ఫోర్లు, మూడు సిక్సర్లతో మర్‌క్రమ్ 52 పరుగులు చేయగా.. 36 బంతుల్లో 45 పరుగులు మార్ష్ చేశాడు. ఆఖరులో ఆయూశ్ బదౌనీ 36 పరుగులతో రాణించడం కారణంగా జట్టు గౌరవప్రదమైన స్కోర్ చేసింది. పూరన్ (9), అబ్దుల్ సమద్ (2), డేవిడ్ మిల్లర్ (14) తక్కువ పరుగులకే ఔటవగా.. కెప్టెన్ రిషబ్ పంత్ డకౌట్ కావడం గమనార్హం. ఢిల్లీ బౌలర్లు లక్నో బ్యాటర్లను చెడుగుడు ఆడేసుకున్నారు. ఎవరూ కూడా భారీ ఇన్నింగ్స్ చేయడానికి బౌలర్లు అవకాశం ఇవ్వలేదు. చక్కటి బౌలింగ్‌తో ప్రత్యర్థిని తక్కువ పరుగులకు పరిమితం చేశారు. ముకేశ్ కుమార్ నాలుగు వికెట్లు తీసి ప్రత్యర్థిపై ప్రకోపం చూపాడు. చమీరా, మిచెల్ స్టార్క్ తలా ఒక్కో వికెట్ పడగొట్టారు.అతి తక్కువ లక్ష్యాన్ని ఢిల్లీ బ్యాటర్లు ఉఫ్ అని ఊదేశారు. 17.5 ఓవర్లకు 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 161 పరుగులు సాధించింది. కరుణ్ నాయర్ 15 పరుగులకే పరిమితమవగా.. అభిషేక్ పరేల్, కేఎల్ రాహుల్ చక్కటి భాగస్వామ్యంతో జట్టుకు విజయాన్ని అందించారు. అభిషేక్ 36 బంతుల్లో 51 పరుగులు చేసి సత్తా చాటగా.. 42 బంతుల్లో 57 స్కోర్‌ను కేఎల్ రాహుల్ నమోదు చేశాడు. కెప్టెన్ అక్షర్ పటేల్ చక్కటి భాగస్వామ్యాన్ని రాహుల్‌తో నెలకొల్పుతూనే 34 పరుగులు చేసి జట్టుకు విజయాన్ని అందించాడు. భారీ స్కోర్ చేయలేక బ్యాటర్లు విఫలమవగా.. వికెట్లు తీయలేక లక్నో సూపర్ జియాంట్స్ బౌలర్లు తుస్సుమనిపించారు. ఐడెన్ మర్‌క్రమ్ 2 వికెట్లు మాత్రమే తీసి సత్తా చాటాడు.ప్లేఆఫ్స్ దశకు సమయం ముంచుకొస్తుండడంతో జట్లు తమ ప్రదర్శనపై భారీ వ్యూహాలు రచిస్తున్నారు. ఈ క్రమంలో ఢిల్లీ క్యాపిటల్స్ అదరగొడుతూ తాజా మ్యాచ్ విజయంతో ఆరు గెలుపులను ఖాతాలో వేసుకుంది. ఆడిన 8 మ్యాచుల్లో రెండు పరాజయం పొందింది. లక్నో సూపర్‌జియాంట్స్ మ్యాచ్‌లు తగ్గిపోతుండగా జట్టు మాత్రం ముందుకుపోనంటోంది. ఆడిన 9 మ్యాచ్‌ల్లో 4 ఓటములు పొందగా.. ఐదు విజయాలను అందుకుంది. తాజా మ్యాచ్‌లో ఓడిపోయినా కూడా తర్వాతి మ్యాచ్‌ల్లో అదరగొడతామని లక్నో ఆటగాళ్లు చెబుతుండగా.. మరికొన్ని విజయాలు తోడయితే లక్నోను ఎవరూ ఆపేతరం కాదు.



# పాకిస్థాన్?తో మనం క్రికెట్ ఆడవద్దు

**ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు**

**మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి**

**పాకిస్థాన్ చర్యలపై మండిపాటు**

**అక్షిత ప్రతినిధి :**

జమ్మూకశ్మీర్ పహల్గాంలో జరిగిన ఉగ్రదాడితో దేశం ఉలిక్కిపడింది. ఉగ్రవాద చర్యపై యావత్ క్రీడా లోకం విచారం వ్యక్తం చేసింది. పలువురు టీమ్ఇండియా క్రికెటర్లు బాధితులకు సంతాపం ప్రకటించారు. ఈ నేపథ్యంలో మాజీ క్రికెటర్ శ్రీవాత్సవ్ గోస్వామి పాకిస్థాన్ చర్యలపై మండిపడ్డాడు. ఇక పాకిస్థాన్?తో భారత్ క్రికెట్ సంబంధాలు తెంచుకోవాలని అన్నాడు. భవిష్యత్?లో పాక్??తో టీమ్ఇండియా క్రికెట్ ఆడకూడదని బీసీసీఐకి లేఖ రాశాడు. ఈ మేరకు సోషల్ మీడియాలో పోస్ట్ షేర్ చేశాడు. వాళ్లతో క్రికెట్?కు నో చెప్పండి. పాకిస్థాన్?తో మనం క్రికెట్ ఆడవద్దు. ఇప్పుడే కాదు ఇంకెప్పటికీ వద్దు. పాకిస్థాన్? ఆతిథ్యమిచ్చిన ఛాంపియన్స్ ట్రోఫీకి టీమ్ఇండియా?ను అక్కడకి పంపనందుకు కొందరు ఏదో ఏదో మాట్లాడారు. రాజకీయాల కంటే క్రీడలే ఎక్కువ అని అన్నారు. మరి ఇప్పుడు జరిగిందేంటి? ఇండియన్స్?ను చంపడమే వాళ్లకు జాతీయ క్రీడ అయ్యింది. వాళ్లు అలాగే ఆడితే మనం కూడా అదే భాషలో సమాధానం చెప్పాలి. అంతేకానీ బ్యాట్?లు, బంతులతో కాదు. సంకల్పం, సహనంతో సమాధానం చెప్పాలి"నాకు చాలా కోపంగా ఉంది. ఎంతో బాధపడుతున్నాను. కొన్నినెలల కిందట లెజెండ్స్ లీగ్ ఆడేందుకు నేను కశ్మీర్ వెళ్లాను. పాహల్గామ్?ను కూడా సందర్శించాను. స్థానికులతో మాట్లాడాను. వాళ్లలో మళ్లీ చిగురించిన ఆశను చూశాను. అక్కడ శాంతి తిరిగివచ్చిందనిపించింది. కానీ ఇప్పుడు మళ్లీ రక్తపాతం.

# సిమెంట్ ధరలకు రెక్కలు?

## ఈ ఆర్థిక ఏడాదిలో 4 % పెరగనున్న రేట్లు మార్కెట్‌లో 7.5 % డిమాండ్: క్రిసిల్

**న్యూఢిల్లీ,**

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం (2025-26) దేశీయ మార్కెట్‌లో సిమెంట్ ధరలు 2 నుంచి 4 శాతం (రూ.15-20) మేరకు పెరిగే అవకాశం ఉన్నట్టు ప్రముఖ రేటింగ్ ఏజెన్సీ, విశ్లేషణ సంస్థ క్రిసిల్ తాజా రిపోర్టులో అంచనా వేసింది. డిమాండ్ 6.5 శాతం నుంచి 7.5 శాతం వరకు పెరగవచ్చని పేర్కొన్నది. ప్రధాన మౌలిక వసతుల కల్పనకు, గ్రామీణ హౌజింగ్ ప్రాజెక్టులకు బడ్జెట్‌లో 10 శాతందాకా కేటాయింపులు పెరగడం, అధిక వర్షపాతం నమోదు అంచనాలు సిమెంట్ వినియోగాన్ని, పరిశ్రమను ఉత్సాహపరుస్తున్నాయని పేర్కొన్నది. వ్యవసాయం లాభసాటిగా మారితే గ్రామీణ ప్రాంతాల్లో ఇండ్ల నిర్మాణాలు ఊపందుకుంటాయని క్రిసిల్ ఇంటిలిజెన్స్ అసోసియేట్ డైరెక్టర్ సచిదానంద్ చౌబే చెప్తున్నారు. గత ఆర్థిక సంవత్సరం (2024-25)సిమెంట్ ఇండస్ట్రీలో వృద్ధిరేటు 4.5-5.5 శాతంగానే ఉన్నది. రోడ్ల నిర్మాణాలు , రైల్వేలు, సాగునీటి ప్రాజెక్టులు, పట్టణ మౌలిక సదుపాయా ల కల్పన ఈ ఆర్థిక సంవత్సరం పెద్ద ఎత్తున జరిగే వీలుండటం సిమెంట్ వినియోగ అంచనాలను పెంచేస్తున్నాయి. ప్రధాన మంత్రి గ్రామీణ సడక్ యోజన , ఉపాధి హామీ చట్టం పథకాలు సైతం సిమెంట్ ఇండస్ట్రీకి దన్నునిస్తున్నట్టు పరిశ్రమ వర్గాలు చెప్తున్నాయి.

## పట్టణ డిమాండ్ అంతంతే

దేశంలోని అన్ని ప్రధాన నగరాలు, పట్టణాల్లో నిర్మాణరంగం నిరాశాజనకంగా ఉండటం సిమెంట్ పరిశ్రమకు ఎదురుదెబ్బగానే విశ్లేషకులు అభివర్ణిస్తున్నారు. గృహ రుణాలపై వడ్డీరేట్లు ఆశించిన స్థాయిలో తగ్గకపోవడం కొనుగోలుదారులను నిరుత్సాహపరుస్తున్నదని చెప్తున్నారు. ఇప్పటికే పెరిగిన నిర్మాణ వ్యయం కూడా కస్టమర్లను వేచిచూసే ధోరణిలోకి నెడుతున్నదని, దీంతో ఇప్పటికే నిర్మించిన ఇండ్లు అమ్ముడుపోక, కొత్త ప్రాజెక్టులపై రియల్టర్లు పెద్దగా ఆసక్తి చూపట్లేదన్న వాదనలూ వినిపిస్తున్నాయి. ప్రధాన నగరా ల్లో రియల్ ఎస్టేట్ కార్యకలాపాలు పుంజుకొంటే సిమెంట్ ధరలు ఇంకా పెరిగే వీలుందన్న అంచనాలూ ఉన్నాయి.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

# బిజినెస్..

# ఏఐ చిత్రాలకూ ఆస్కార్!

**అక్షిత ప్రతినిధి :**

ప్రపంచ సినిమాలో ప్రతిష్టాత్మకంగా భావించే ఆస్కార్ అవార్డుల ప్రదానం గురించి అకాడమీ కొత్త వివరాలను వెల్లడించింది. 2026 మార్చి 15న ఆస్కార్ పురస్కారాల వేడుకను జరుపబోతున్నట్లు పేర్కొంది. ఈసారి ఆస్కార్ అవార్డుల ఎంపికలో కొత్త నిబంధనలను ప్రవేశపెట్టినట్లు వెల్లడించింది. సినీరంగంలో పెరుగుతున్న సాంకేతికతను దృష్టిలో పెట్టుకొని ఏఐ ఆధారిత చిత్రాలను కూడా ఆస్కార్ అవార్డుల పరిశీలనకు తీసుకోనున్నట్లు తెలిపింది. 'ఆస్కార్‌లో పోటీపడనున్న చిత్రాల జాబితాను 2026 జనవరిలో ప్రకటిస్తాం. నామినేట్ చేసిన ప్రతీ చిత్రాన్ని అకాడమీ సభ్యులు తప్పకుండా వీక్షించేలా నిబంధనలను సవరించాం. అచీవ్‌మెంట్ ఇన్ కాస్టింగ్ అనే కొత్త కేటగిరీని వచ్చే ఏడాది నుంచి ప్రవేశ పెడుతున్నాం. ఏఐ చిత్రాలను పరిగణనలోకి తీసుకున్నప్పటికీ మామూలు చిత్రాలకే ఎక్కువ ప్రాధాన్యం ఉంటుంది.' అని ఆస్కార్ కమిటీ ఓ ప్రకటనలో వెల్లడించింది. కొద్దిరోజుల క్రితమే ఆస్కార్ అవార్డుల్లో 'స్టంట్ డిజైన్' పేరిట కొత్త కేటగిరీని తీసుకొచ్చిన విషయం తెలిసిందే.



# తేమ శాతం రాగానే కొనుగోలు జరగాలి...!

**అకాల వర్షాలకి తగు జాగ్రత్త లు తీసుకోవాలి...!!**

**నెల్లుట్ల ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం పరిశీలన...!!!**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!**





**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా లింగాల ఘనపూర్ మండలం లోని నెల్లుట్ల ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, పరిశీలించారు. ఈ సందర్భంగా...ధాన్యం తేమ శాతాన్ని కలెక్టర్ పరిశీలించి...సంబంధిత ధాన్యం కొనుగోళ్ల రిజిస్టర్ లను తనిఖీ చేసి, నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.అకాల వర్షాల నేపథ్యంలో.. రైతులు కళ్లాల్లోని ధాన్యం తడవకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈదురు గాలికి ధాన్యం ఎగిరిపోకుండా టార్పాలిన్లను పకడ్బందీగా ధాన్యం కుప్పలపై కప్పాలని సూచించారు.నిర్దిష్ట తేమ శాతం రాగానే కొనుగోళ్లు పూర్తిచేసి, ఎప్పటికప్పుడు ధాన్యాన్ని మిల్లులకు తరలించాలని ఆదేశించారు.రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని...కొనుగోలు కేంద్రాల వద్దనే ధాన్యాన్ని అమ్ముకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. అలాగే సరిపడా టార్పాలిన్లు అందుబాటులో పెట్టుకోవాలని.. కొనుగోలు వివరాలు ఓపీఎంఎస్ లో వెంటనే నమోదు చేయాలని కేంద్ర నిర్వాహకులను కలెక్టర్ ఆదేశించారు. ఈ పర్యవేక్షణలో ఆర్డీఓ గోపీరామ్ , మండల తహసీల్దార్ రవీందర్, ఐకేపీ నిర్వాహకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం రైతుల భూ హక్కులను కాపాడే చట్టం...!

**భూ భారతి.. దేశానికే దిక్సూచి...!!**

**స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి...!!!**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!!!**

**జనగామ/ రఘునాథ్ పల్లి, అక్షిత ప్రతినిధి:**

జనగామ జిల్లా రఘునాథపల్లి మండల కేంద్రంలోని రైతు వేదికలో... భూ భారతి చట్టం మీద ఏర్పాటు చేసిన అవగహన సదస్సులో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తో కలిసి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా భూ భారతి చట్టంలోని అంశాలను పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా అధికారులు రైతులకు వివరించారు. ఈ సందర్భంగా రైతుల సందేహాలను కలెక్టర్ నివృత్తి చేశారు.అనంతరం శాసనసభ్యులు కడియం శ్రీహరి మాట్లాడుతూ... ధరణిలో అనేక లోపాలు ఉన్నాయని, వాటి ద్వారా రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వచ్చిందని... ఇప్పుడు అలాంటి సమస్యలు తలేత్తకుండా రైతుల సమస్యల పరిష్కారానికి... భూ భారతి చట్టాన్ని తెచ్చినట్లు వెల్లడించారు. పేద రైతులకు న్యాయం జరిగే విధంగా అత్యంత పారదర్శకంగా రైతుల సమస్యల పరిష్కారానికి ధరణి కంటే మెరుగైన చట్టం భూ భారతి చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 10లక్షల సాదా బైనామా దరఖాస్తులను పరిష్కారానికి భూ భారతి చట్టం ద్వారా మార్గం సుగమం అయిందని తెలిపారు. అలాగే పార్ట్ బీ 18లక్షల ఎకరాలకు సంబందించిన రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి అవకాశం లభిస్తుందని అన్నారు. భూ విస్తీర్ణంలో మార్పులు, మిస్సింగ్ సర్వే నంబర్, సవరణలు లాంటి ప్రతి సమస్యకి మీ సేవ ద్వారా కాకుండా స్వయంగా దరఖాస్తు చేసుకునేలా భూ భారతి పోర్టల్ రూపొందించినట్లు తెలిపారు. ప్రతి వ్యక్తి ఆధార్ ఉన్నట్లుగా ప్రతి భూమికి భూదార్ అనే యూనిక్ నంబర్ ఇచ్చి సరిహద్దులు నిర్ణయించి సర్వే మ్యాప్ ని భూ భారతి పోర్టల్ లో అప్‌డేట్ చేయనున్నట్లు చెప్పారు. జూన్ 2 నుండి ఆన్ లైన్ లో భూభారతి చట్టం రాష్ట్ర వ్యాప్తంగా అమలులోకి రానున్నట్లు వెల్లడించారు.అనంతరం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ మాట్లాడుతూ..భూముల విషయంలో రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ ఇబ్బంది పడవద్దనేది ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని



రూపొందించిందన్నారు క్షేత్ర స్థాయిలో నెలకొన్న భూ సమస్యలకు భూ భారతి ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని తెలిపారు.ధీర్ఘకాలికి భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భూభారతి దోహద పడుతుందన్నారు. రైతులకు తమ భూముల విషయంలో అభద్రతా భావానికి తావులేకుండా మున్ముందు.. ప్రతీ గ్రామం లోని భూముల వివరాలన్నీ ఆన్లైన్ లోనే కాకుండా అఫ్ లైన్ లో కుడా భద్రపరచడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, ఆర్డివో, తహసీల్దార్, రెవెన్యూ శాఖ అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# ఎంఈసి ఫలితాలలో సత్తా చాటిన మాస్టర్ మైండ్స్





MSNSV SAHISHNU
HT NO. 2561123580 JR INTER 495



B. GOURISH
HT NO. 2561126112 JR INTER 495



K. GAYATHRI VARDHINI
HT NO. 2558145766 JR INTER 495

## 987 మార్కులతో రాష్ట్ర ర్యాంక్ సాధించిన కౌశిక్ గౌడ్


### మొదటి, ద్వితీయ సంవత్సరాల ఫలితాలలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఇంటర్మీడియట్ ఎంఇసి విభాగంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు ఈ ఏడాది కూడా సత్తా చాటారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ ఏడాది ద్వితీయ, మొదటి సంవత్సరం ఫలితాలలో తమ ఆధిక్యతను ప్రదర్శించారు. కామర్స్ విభాగంలో ప్రతి సంవత్సరం రాష్ట్రంలో మాస్టర్ మైండ్స్ విద్యార్థులు అత్యధిక మార్కులను సాధిస్తున్నారు. ఈ ఏడాది ద్వితీయ సంవత్సర ఫలితాలలో 987 మార్కులతో గడ్డమీది కౌశిక్ గౌడ్ మొదటి స్థానంలో నిలిచారు. మొదటి సంవత్సర ఫలితాలలో కే గాయత్రి వర్ధిని, గౌరీష్, ఎమ్మెస్ ఎన్ ఎస్ వి సహిష్ణు లు 500 మార్కులకు గాను 495 సాధించారు. రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులను సాధించిన విద్యార్థులను మాస్టర్ మైండ్స్ అమీర్పేట్ జోన్ అడ్మిన్ ఇంచార్జ్ ఎస్ ఎం వలి, కళాశాల అకాడమిక్ ప్రిన్సిపల్ అశోక్ కుమార్ లు అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఏడాది లాగే ఈసారి కూడా ఎంఈసిలో రాష్ట్ర స్థాయిలో అత్యధిక మార్కులు సాధించిన ఘనత మాస్టర్ మైండ్స్ కి దక్కుతుందన్నారు. ఎంఎస్సీ గ్రూపులో తమ కళాశాలకు సాటి లేదని మరోమారు నిరూపితమైందన్నారు. క్రమశిక్షణ, నిబద్ధతతో కూడిన విద్యాబోధన వల్లే ఉత్తమ ఫలితాలు సాధించామని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులను అభినందించారు.

# మార్కెట్ లలో ధాన్యం కొనుగోలు వేగవంతంగా జరగాలి





### కొనుగోలు కేంద్రాలను పరిశీలించిన పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి

**రామన్నపేట అక్షిత ప్రతినిధి**

పిఏసిఎస్ వరి ధాన్యం కొనుగోలు ను వేగవంతంగా జరగాలి అని రామన్నపేట పిఏసిఎస్ చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి అన్నారు. బుదవారం నాడు మండలంలోని సర్నేనిగూడెం, ముత్తిరెడ్డి గూడెం, సిరిపురం, తుమ్మలగూడెం, భోగారం, నిధాన్ పల్లి, కొత్తగూడెం గ్రామంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించి, పరిశీలించారు. కొనుగోలు కేంద్రాలలో సిబ్బంది ఆలస్యం చేయకుండా, శుబ్రపర్చిన ధాన్యాన్ని సీరియల్ ప్రకారం వెంటనే క్వాంట వేసి, ఆలస్యం చేయకుండా లోడ్ చేసి పంపాలని, క్వాంట పూర్తి అయిన రైతుల వివరాలు వెంటనే ట్యాబ్ ద్వారా నమోదు చేయాలని సూచించారు. వేసవి కాలంలో కూడా అకాల వర్షాలు కురుస్తున్నాయి కావున రైతులు మార్కెట్ లలో ఉంచిన ధాన్యం ను తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బీసీ గురుకుల ఇంటర్ సీనియర్ బైపిసి విద్యార్థిని అఖిలకు స్టేట్ 4వ ర్యాంక్

**జూనియర్ ఎంపీసీలో నవ్యశ్రీ కి స్టేట్ 2వ ర్యాంక్**

**ప్రతిభ కనబరిచిన గురుకుల కళాశాల విద్యార్థినిలు**

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి :**



మిర్యాలగూడ మండలం శ్రీనివాస్ నగర్ లో నడుస్తున్న దామరచర్ల తుమ్మడం బీసీ గురుకులాల కళాశాల విద్యార్థినిలు ప్రకటించిన ఇంటర్ ఫలితాలలో ప్రతిభ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ కె.ఉమాదేవి తెలిపారు. బీసీ గురుకుల కళాశాలలో ఇంటర్ 82 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ఆమె తెలిపారు. తుమ్మడం కళాశాల విద్యార్థిని జటావత్ అఖిల సీనియర్ బైపిసి విభాగంలో 1000 మార్కులకు గాను 992 మార్కులు సాధించి రాష్ట్రస్థాయి 4వ ర్యాంకు సాధించారని ఆమె తెలిపారు. దామరచర్ల కళాశాల విద్యార్థిని కె.నవ్యశ్రీ ఎంపీసీ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ఫలితాలలో 467/470 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో 2వ ర్యాంకును సాధింవారన్నారు. సీనియర్ బైపీసీలో 981 కే.గౌతమి 981 మార్కులు, ఎం.పూజిత 971 మార్కులు సాధించారని తెలిపారు. సీనియర్ ఎంపీసీలో బి.హన్సిక 986 మార్కులు, సీనియర్ ఎంపీసీ విభాగంలో కే.రేవతి 986 మార్కులు సాధించగా, ఇంటర్ సీనియర్ సిఈసి విభాగంలో కే.మల్లిక 910 మార్కులు సాధించారని, విద్యార్థినులు తమ విభాగాల్లో ఉత్తమ ప్రతిభను కనబరిచి మెరుగైన ఫలితాలు సాధించారని ఆమె తెలిపారు. ర్యాంకులు సాధించిన విద్యార్థినిలను అభినందించారు.

# అదనపు పైప్ లైన్‌తో తాగు నీరు

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణానికి అమృత్ పథకం రక్షిత మంచి నీటి సరఫరా అదనపు పైప్ లైన్ ప్రదేశాన్ని ప్రజారోగ్య శాఖ సూపరింటెండింగ్ ఇంజనీర్ కె.వెంకటేశ్వర్లు బుధవారం పరిశీలించారు. మిర్యాలగూడ పట్టణానికి రక్షిత మంచి నీరందించే పెద్దదేవులపల్లి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ నుండి తాగు నీరందిస్తున్న పెద్ద దేవులపల్లి చెరువు ఇన్టేక్ వెల్ ను



ఆయన పరిశీలించారు. ఇన్ టేక్ వెల్ నుండి వాటర్ ట్యాంకు తండాలోని ఫిల్టర్ బెడ్ వరకు సుమారు 12 కిలోమీటర్ల మేర పైప్ లైన్ వేసేందుకు ప్రస్తుతం అనువుగా ఉన్నందున పరిశీలించారు. అదేవిధంగా వారిపోలాలు కోసి ఉన్నందున పైప్ లైన్ వేసేందుకు చర్యలు తీసుకోవాలని పరిశీలన చేశారు. అమృత్ పథకం కింద సుమారు 98 కోట్ల రూపాయలు మంజూరు అయి ఉన్నాయని వెంటనే చేపట్టేందుకు చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అందుకే పరిశీలించి సత్వరం చేపట్టాలని నిర్ణయించి పరిశీలించారూ. కార్యక్రమంలో మున్సిపల్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకన్న, ప్రజారోగ్య డిఇఇ మనోహర్, ఎఇ సాయితేజ, నవీన్ లు పాల్గొన్నారు.



www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com

# సినిమా
CINEMA






## పవన్ కళ్యాణ్‌నే నమ్ముకున్న నాని.. కష్టాలు తీరుతాయా మరి..!

నేచురల్ స్టార్ నాని ఇప్పుడు టాలీవుడ్‌లో సెంట్రాఫ్ అట్రాక్షన్‌గా మారాడు. నిర్మాతగానే కాకుండా హీరోగాను దూసుకుపోతున్నాడు. సాధారణంగా నాని సినిమాలంటే ఆడియన్స్‌కి ఓ మంచి ఒపీనియన్ ఉంటుంది. సినిమా పక్కా హిట్ అని భావిస్తూ ఉంటారు. ఫ్యామిలీ ఆడియన్స్‌ని ఎక్కువగా ఆకర్షిస్తూ ఉండే నాని ఇప్పుడు కాస్త రూట్ మార్చాడు. హిట్ 3, ది ప్యారడైజ్ వంటి చిత్రాలతో ప్రేక్షకులకి డిఫరెంట్ ఎంటర్‌టైన్‌మెంట్ అందించే ప్రయత్నం చేస్తున్నాడు. అయితే నాని నటించిన హిట్ 3 చిత్రం మరి కొద్ది రోజులలో ప్రేక్షకుల ముందుకు రానుండగా, ఈ సినిమా ప్రమోషన్స్‌లో చాలా యాక్టివ్‌గా పాల్గొంటున్నాడు. ఈ క్రమంలో అనేక ఆసక్తికర విషయాలు పంచుకుంటున్నాడు.



## జాతకం చూపిస్తే యాక్టర్ కావడం కష్టమన్నారు!

'ప్రస్తుతం కంటెంట్ ఉన్న చిత్రాలను ప్రేక్షకులు బాగా ఇష్టపడుతున్నారు. సామాన్యుడు విజేతగా నిలిచే కథలకు మంచి ఆదరణ లభిస్తున్నది. అందుకు పుష్ప, లక్కీ భాస్కర్ వంటి సినిమాలే నిదర్శనం' అన్నారు హీరో ప్రియదర్శి. ఇటీవలే 'కోర్ట్'తో సూపర్ సక్సెస్‌ను తన ఖాతాలో వేసుకున్న ఆయన 'సారంగపాణి జాతకం' చిత్రంతో మరలా ప్రేక్షకుల్ని పలకరించబోతున్నారు. మోహనకృష్ణ ఇంద్రగంటి దర్శకత్వంలో శివలెంక కృష్ణప్రసాద్ నిర్మించిన ఈ చిత్రం ఈ నెల 25న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మంగళవారం ప్రియదర్శి విలేకరులతో పంచుకున్న సంగతులు.. జాతకాలను నమ్మాలా? లేదా? అనే విషయాలను ఈ సినిమాలో చర్చించడం లేదు. కానీ ఒకరి నమ్మకాల్ని మరొకరి మీద రుద్దితే ఎలాంటి పరిణామాలు ఎదురవుతాయో చూపిస్తున్నాం.





## మంగళూరులో డ్రాగన్

ఎన్టీఆర్ 'డ్రాగన్' షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. ఇది నిజంగా ఆయన అభిమానులకు శుభవార్తే. 'కేజీఎఫ్' ఫేమ్ ప్రశాంత్‌నీల్ దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని ఇంటెన్స్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కిస్తున్నారు. కొద్ది రోజుల క్రితమే షూటింగ్ మొదలైనా..అందులో ఎన్టీఆర్ లేని సన్నివేశాలను చిత్రీకరించారు. మంగళవారం కర్ణాటక మంగళూరులో మొదలైన తాజా షెడ్యూల్‌లో ఎన్టీఆర్ పాల్గొన్నారు. ఇక్కడ భారీ స్థాయిలో వేసిన పోర్ట్‌సెట్‌లో కీలకమైన యాక్షన్ ఎపిసోడ్స్‌ను తెరకెక్కిస్తున్నారు. వారం రోజుల పాటు ఈ షెడ్యూల్ జరుగుతుందని సమాచారం. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నాయి. రవిబస్రూర్ స్వరకర్త. వచ్చే ఏడాది వేసవిలో ప్రేక్షకుల ముందుకురానుంది.



## మోహన్‌లాల్ క్రైమ్ డ్రామా 'తుడరుమ్'

మోహన్‌లాల్, శోభన ప్రధాన పాత్రల్లో నటించిన మలయాళ చిత్రం 'తుడరుమ్'. తరుణ్‌మూర్తి దర్శకుడు. ఈ నెల 26న ప్రేక్షకుల ముందుకురానుంది. దీపా ఆర్ట్స్ సంస్థ ఈ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నది. మంగళవారం తెలుగు వెర్షన్ ట్రైలర్‌ను విడుదల చేశారు. ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు క్రైమ్ ఎలిమెంట్స్‌తో ట్రైలర్ ఆకట్టుకుంది. ఇందులో మోహన్‌లాల్ ట్యాక్సీ డ్రైవర్‌గా కనిపించారు. ఆయన కారును పోలీసులు సీజ్ చేస్తారు? అందుకు కారణాలు తెలుసుకునే క్రమంలో ట్రైలర్ ఆద్యంతం ఇంట్రెస్టింగ్‌గా సాగింది. ఓ కారు, ఫ్యామిలీ చుట్టూ అల్లుకున్న కథ ఇదని అర్థమవుతున్నది. ఈ చిత్రానికి కథ: కేఆర్ సునీల్, సంగీతం: జేక్స్‌బిజోయ్, నిర్మాత: ఎం.రంజిత్, దర్శకత్వం: తరుణ్‌మూర్తి.



## అదే నిజమైన విజయం!

సినిమాల ఎంపికలో చాలా సెలెక్టివ్‌గా ఉంటుంది అగ్ర కథానాయిక సాయిపల్లవి. ప్రస్తుతం హిందీలో 'రామాయణ' ప్రాజెక్ట్‌తో బిజీగా ఉంది. నితేష్ తివారీ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రంలో సాయిపల్లవి సీతగా, రణబీర్‌కపూర్ రాముడిగా నటిస్తున్నారు. వచ్చే ఏడాది మార్చి 19న తొలిభాగం ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా ఇచ్చిన ఓ ఇంటర్వ్యూలో సాయిపల్లవి ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేసింది. 'రామాయణ' సినిమా తన కెరీర్‌లో ప్రత్యేకంగా నిలిచిపోతుందని చెప్పింది. పాత్రల ఎంపికలో తన ప్రాధాన్యతల గురించి చెబుతూ 'సినిమాను ఓకే చేసే ముందు కథలో ఎంతటి బలమైన భావోద్వేగాలు ఉన్నాయో ఆలోచిస్తా. అలాగే నా పాత్రతో ప్రేక్షకులు ఎంత వరకు కనెక్ట్ అవుతారోనని విశ్లేషిస్తా. నిజాయితీతో కూడిన వాస్తవిక కథలకు ఎక్కువ ప్రాధాన్యతనిస్తా. అన్నింటికంటే ముఖ్యంగా.. ప్రేక్షకులు నా పాత్రతో కనెక్ట్ కావాలని కోరుకుంటా. నా దృష్టిలో అదే అతిపెద్ద విజయం' అని సాయిపల్లవి పేర్కొంది.

# జమ్ము కాశ్మీర్ టెర్రరిస్టుల అకృత్యాల పట్ల నిరసన




**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

మియాపూర్, హఫీజ్ పేట్ డివిజన్ అధ్యక్షులు ఆకుల లక్ష్మణ్, జితేందర్ ల ఆధ్వర్యంలో మియాపూర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నిన్న జమ్మూ కాశ్మీర్లో టెర్రరిస్టులు జరిపిన కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన వారి గురించి బిజెపి నాయకులు చేతికి నల్ల రిబ్బన్స్ కట్టుకొని జాతీయ జెండా పట్టుకొని పాకిస్తాన్ టెర్రరిస్టులకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టి కాల్పుల్లో చనిపోయిన వారి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్ ఈ కార్యక్రమంలో డివిజన్ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ర్యాంకు పొందిన ఇకే పేట విద్యార్థి.



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్ష ఫలితాల్లో జిల్లా స్థాయిలో రెండో ర్యాంకు సాధించిన మండలంలోని ఏక్లాస్ ఖాన్ పేట గ్రామానికి చెందిన వాంకుడోత్ గణేష్ ను బంజారా నాయక్ సంఘం సభ్యులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బంజారా నాయకుడు రాము నాయక్ మాట్లాడుతూ గ్రామానికి చెందిన గణేష్ చదువులో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. ఇంటర్ పదవ సంవత్సరం ఖమ్మం కళాశాలలో ఎంపీసీ గ్రూప్ లో విద్య నభ్యసించి 470 మార్కులకు గాను 467 మార్కులు సాధించి ఖమ్మం జిల్లా స్థాయిలో సెకండ్ ర్యాంకు సాధించడం మా గ్రామానికి గర్వకారణం అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాంత్,నాగరాజు గోపి పాల్గొన్నారు.

# వేసవి సెలవుల్లో పిల్లలను ఈతకు వెళ్లకుండా చూడాలి



**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

వేసవి సెలవుల్లో పిల్లలను చెరువుకుంటల వద్ద ఈతకు వెళ్లకుండా తల్లిదండ్రులు చూడాలని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య తెలిపారు. చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం బుధవారం నిర్వహించారు. ఈసందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అయోధ్య, ఏపీసీ సభ్యులు అందె అశోక్ మాట్లాడుతూ.. వేసవి సెలవుల సందర్భంగా పిల్లల పట్ల తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా ఎండల తీవ్రత అధికంగా ఉన్నందున పిల్లలను బయట ఎక్కువగా తిరగనివ్వకుండా చల్లటి ప్రదేశంలో ఉండే విధంగా చూసుకోవాలని, ముఖ్యంగా బావులు, చెరువుల వద్దకు పిల్లలు ఈతలకు వెళ్లకుండా చూడాలన్నారు. అనంతరం వార్షిక పరీక్షల రిజల్ట్ పై విద్యార్థుల ఉత్తీర్ణతను తల్లిదండ్రులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్ రెడ్డి, రాధాబాయి, ప్రేమ్ కుమార్, సమ్మయ్య, రాజయ్య, సరోజినీ దేవి, భవాని, విద్యార్థుల తల్లిదండ్రులు సంపత్, వెంకటేష్, పాల్గొన్నారు.

# కాశ్మీర్ కాల్పులతో కావలిలో విషాదం

**స్థానిక యువకుడి హత్యతో తల్లడిల్లిన కుటుంబం**

**నెల్లూరు, అక్షిత ప్రతినిధి:**

జమ్ము కశ్మీర్ పహల్గాంలో –టె–ర్రరిస్టులు సృష్టించిన మారణహోమం దేశాన్ని తీవ్ర విషాదంలో ముంచేసింది. విహారయాత్రకు వెళ్లిన టూరిస్టులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపిన ఘటన ప్రపంచ వ్యాప్తంగా సంచలనంగా మారింది. చంపొద్దు అని వేడుకున్నా ఏ మాత్రం కనికరం లేకుండా దారుణంగా పొట్టనపెట్టుకున్నారు దుర్మార్గులు. ఈ ప్రమాదంలో తెలుగు రాష్ట్రాలకు చెందిన ముగ్గురు మరణించారు. ఈ ప్రమాదంలో నెల్లూరు జిల్లాకు చెందిన సాఫ్ట్ వేర్ మృతి చెందడంతో కావలిలో విషాదఛాయలు అలుముకున్నాయి. జమ్మూ కాశ్మీర్ పర్యటనకు వెళ్లిన కావలి వాసి సోమిశెట్టి మధుసూదన్ ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయాడు. బెంగళూరులో స్థిరపడ్డ మధుసూదన్ కుటుంబ సభ్యులతో విహారయాత్రకు వెళ్ళగా ఈ ఘటన జరిగింది. సాఫ్ట్ వేర్ కంపెనీలో సీనియర్ ఆర్కిటెక్ గా విధులు నిర్వహిస్తున్నా మధుసూదన్ కావలి అన్నాల వారి వీధిలో నివాసముండే సోమిశెట్టి తిరుపాలు, పద్మ దంపతుల కుమారుడిగా గుర్తించారు. మృతుడు మధుసూదన్ కు భార్య మీనాక్షి, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇవాళ (ఏప్రిల్ 23) ప్రత్యేక విమానంలో మృతదేహాన్ని చెన్నైకి తరలించనున్నారు. అక్కడి నుంచి సాయంత్రానికి అతని పార్థివదేహాన్ని కావలికి తీసుకొస్తారు.

# అన్ని రంగాల్లో మహిళలు రాణించాలి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి :**

అన్నిరంగాల్లో మహిళలు రాణించాలని ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత కోరారు. మిర్యాలగూడ ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధిలోని ఇస్లాంపుర సెక్టార్ సుందర్ నగర్ లో బుధవారం మహిళలకు జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మమత మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందజలో ఉండాలని ఆడ మగ పిల్లలను సమానంగా చూడాలని లింగ నిర్ధారణ పరీక్షలు నిర్మూలించాలని అలాంటి చర్యలకు పాల్పడినవారికి చట్టపర చర్యలు తీసుకుంటారన్నారు. అలాగే బాల్యవివాహాలు చేయకూడదన్నారు. అమ్మాయి వయస్సు 18 సంవత్సరాలు, అబ్బాయికి 21సంవత్సరాలు నిండిన వారికి వివాహాలు చేయాలని కోరారు. బాల్యవివాహాలు చేస్తే జరుగు



అనర్థాలగురించి వివరిస్తూ మహిళలకు ఏమైనా అనుకోని సంఘటనలు ఎదురైతే భయబ్రాంతులకు గురికాకుండా టోల్ ఫ్రీ నెంబర్ 181కు పిల్లలకు ఏమైనా ఆపద వాటిల్లినచో 1098 కి కాల్ చేసి తెలపాలన్నారు. జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఫైనాన్సియల్ లిట్రసి శ్రీదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థికాభివృద్ధిని కలిగివుండాలన్నారు. ప్రభుత్వం అందించే స్కీమ్స్, సబ్సిడీ రుణాల అవకాశాలను వినియోగించుకొని సాధికారత వైపుగా మహిళలు ముందుకువెళ్లాలని, ప్రతి మహిళ తనకంటూ ఒక గుర్తింపును సాధించాలని తెలిపారు. సెక్టార్ సూపర్వైజర్ నాగమణి, బ్లాక్ కోఆర్డినేటర్ కవిత,అంగన్వాడి టీచర్స్ పద్మ, శ్రీదేవి, సరిత ఝాన్సీ అంగన్వాడీ హెల్పర్స్ గర్భవతులు బాలింతలు, కిశోర బాలికలు, మహిళలు పాల్గొన్నారు.

# పాతోళ్లకే పదవులు

## డుమ్మా కొట్టినోళ్లపై వేటు
## గుజరాత్ మోడల్ గా సంస్థాగతం
## పీసీసీ అబ్జర్వర్ల సమావేశంలో మీనాక్షి నటరాజన్



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

కాంగ్రెస్ పార్టీ పదవుల్లో సీనియర్లకు పెద్ద పీట వేయనున్నారు. కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జీ మీనాక్షి నటరాజన్ ఆధ్వర్యంలో బుధవారంగాంధీభవన్ లో పీసీసీ అబ్జర్వర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి 70 మంది అబ్జర్వర్లను ఆహ్వానించగా.. మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరితోపాటు మరో ఐదుగురు రాలేదు. దీంతో వారని ఆ పదవి నుంచి తొలగించారు. అదే విధంగా మీటింగ్ కు ఆలస్యంగా వచ్చిన వారిపైనా వేటు– పడింది. 2017 నుంచి పార్టీలో ఉన్న వారికే పదవులు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నారు. మండల, బ్లాక్ అధ్యక్షుల నియామకం కోసం జిల్లాకు ఇద్దరు అబ్జర్వర్లను నియమిస్తున్నట్టు కాంగ్రెస్ ఇన్ఛార్జ్ మీనాక్షి నటరాజన్ తెలిపారు. ప్రతి మండలం నుంచి పార్టీ మండలాధ్యక్ష పదవి కోసం ఐదుగురి పేర్లను పంపాలని సూచించారు. అదే విధంగా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్ష పదవి కోసం మూడు పేర్లను పీసీసీకి పంపాలని అబ్జర్వర్లకు మీనాక్షి నటరాజన్ సూచించారు. పార్టీ నాయకత్వంలో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీకి చాలా చరిత్ర ఉందని, బ్రిటీష్ వాళ్లతో పోరాటం చేసిందని అన్నారు. కాంగ్రెస్ జాతీయ పార్టీ అని, జాతీయ స్థాయి ఆలోచనలతోనే ముందుకు పోతుందని అన్నారు. గాంధీ సిద్ధాంతాలతోనే పార్టీ ముందుకు సాగుతుందని అన్నారు. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలని అన్నారు. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని గుజరాత్ మోడల్ గా చేపట్టాలని అధినాయకత్వం నిర్ణయించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను విస్తారంగా జనంలోకి పోవాలని అన్నారు. సిద్ధాంత పోరాటానికి సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. దేశంలోనే మొదటి సరిగా తెలంగాణ లో కులగణన, 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మకమని కొనియాడారు. దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిందని అన్నారు. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీస్కెళ్లాలని అన్నారు. ఏప్రిల్ 25 నుంచి 30వ తేదీ వరకు జిల్లా స్థాయి సమావేశాలు జరగనున్నాయని ప్రకటించింది. ఈ సందర్భంగా ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ జాతీయ పార్టీ జాతీయ స్థాయి ఆలోచనలతో పార్టీ పని చేస్తుంది.. పార్టీ సిద్ధాంత ప్రచారం, సంస్థాగత పటిష్టత గ్రామస్థాయి నుంచి జరగాలి అని సూచనలు చేసింది. ఈ విషయంలో పార్టీ నాయకత్వం చాలా చిత్తశుద్ధితో సీరియస్ గా పని చేయాలని హెచ్చరించింది. ఈ దేశంలోనే మొదటి సరిగా తెలంగాణలో కుల గణన చేసి 42 శాతం రిజర్వేషన్లు, ఎస్సీ వర్గీకరణ చేపట్టడం చరిత్రాత్మక నిర్ణయం అన్నారు. అలాగే, దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టింది.. అయితే, దేశంలో మోడీ సర్కార్, గత రాష్ట్ర ప్రభుత్వం చేపట్టని సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు మన ప్రభుత్వం చేపట్టింది.. ప్రభుత్వం విప్లవాత్మకంగా చేపట్టిన కార్యక్రమాలను మనం ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అని మీనాక్షి నజరాజన్ పేర్కొన్నారు.




Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## తెలంగాణ దిక్సూచి

గురువారం, 24 ఏప్రిల్ 2025 పేజీలు : 8

### ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం



వార్త 8లో

# రక్షణ కవచంలా...
# భూ భారతి

### నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం







వార్త 2లో



### నిరుపేద వికలాంగుల కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

వార్త 8లో



### బి ఆర్ ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సీ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు

వార్త 8లో

### హుడా కాలనీలో సి సి రోడ్ పనులకు శంఖు స్థాపన..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

హాఫీజ్ పెట్ డివిజన్ పరిధిలోని హుడా కాలనీ నందు నూతనంగా నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ,శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి జగదీశ్వర్ గౌడ్ ,డివిజన్ కార్పొరేటర్ పూజిత జగదీశ్వర్ గౌడ్, హఫీజ్ పేట్ డివిజన్ నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో హుడా కాలనీ కాలనీవాసులు పాల్గొ న్నారు.



## సెలవుల్లోనూ పంతుళ్లు
# బడిబాట పట్టాలి

### బత్తుల లక్ష్మారెడ్డి



వార్త 2లో




### ఘనంగా పీఎంశ్రీ ఎంపిపిఎస్ పాఠశాల వార్షిక దినోత్సవం.

వార్త 8లో

# రక్షణ కవచంలా... భూ భారతి

## నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్గొండ, అక్షిత ప్రతినిధి :**

భూ భారతి చట్టం రైతుల భూములకు రక్షణ కవచంలా పనిచేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు. భూభారతి చట్టం- 2025 పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సులలో భాగంగా, బుధవారం నల్గొండ జిల్లా, నకిరేకల్ నియోజకవర్గ పరిధిలోని కట్టంగూరు మండల తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఎలాంటి అన్యాయాలకు, అవకతవ కులకు తావు లేకుండా ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని తెలిపారు. ఇది వరకు ఉన్న ధరణి పోర్టల్ లో అధికారులకు నామమాత్రపు అధికారాలు ఉండేవని, దీనివల్ల అటు రైతులు, ఇటు ఆధికారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, అలాంటి పద్ధతిని పూర్తిగా పునరుద్ధరించి భూ భారతి ద్వారా పూర్తిస్థాయిలో హక్కులు కల్పించే అవకాశాన్ని తీసుకువచ్చినట్లు తెలిపారు. పలు రాష్ట్రాల ఆర్ ఓ ఆర్ చట్టాలను అధ్యయనం చేసిన తర్వాత కొన్ని నెలల పాటు అందరితో సమాలోచనలు నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని అన్నారు. ధరణి కొద్ది మంది వ్యక్తుల చేతుల్లోనే ఉండేదని, అలా కాకుండా తప్పులు లేని సమగ్ర చట్టం తేవాలని ప్రభుత్వం సంకల్పించి చెప్పిన మాట ప్రకారం భూ భారతి చట్టం తెచ్చిందన్నారు. భూ భారతి చట్టంలో రైతుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా, ఆధార్ కార్డు లాగే భూధార్ కార్డు ను ప్రభుత్వం ఇస్తుందని, దీనివల్ల భూముల వివరాలన్నీ తెలుస్తాయన్నారు. అంతే కాక, భవిష్యత్తులో రైతుకుండే భూముల హద్దులతో సహా, మ్యాపింగ్ చేసి ఆన్లైన్ లో ఉంచడం జరుగుతుందన్నారు. రైతుల భూముల సమస్యలను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అధికారులను గ్రామాలకు పంపించి పరిష్కరించనున్నదని ఆయన వెల్లడించారు. ప్రభుత్వమే లైసెన్స్ సర్వేయర్లను ఏర్పాటు చేసి భూములను సర్వే చేయించనుందని,భూ భారతి చట్టాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు ప్రజాప్రతినిధులు అధికారు లకు సహకరించాలని కోరారు. జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూములకు సంబంధించి ఏమైనా తప్పులు ఉన్నట్లయితే సవరించే బాధ్యత రెవెన్యూ శాఖదని, గతంలో ధరణిలో మాదిరి కాకుండా భూ భారతి చట్టంలో ఎవరైనా తప్పు చేస్తే ఉద్యోగం నుండి తొలగించే అధికారం ఉందని తెలిపారు .గతంలో ప్రభుత్వానికి దక్కాల్సిన భూములను కొద్ది మంది చేతుల్లో ఉంచుకున్న అంశంపై ఆమె మాట్లాడుతూ వాటన్నింటినీ సవరించి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామన్నారు .ధరణిలో సివిల్ కోర్టుకు తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ అవసరం లేదని ,తహసిల్దార్ స్థాయిలోనే సమస్యలు పరిష్కారం అవుతాయని తెలిపారు. ఆన్ సైన్డ్ ఖాతాలు, రికార్డుల నిర్వహణ భూ భారతిలో ఉందని తెలిపారు. ధరణిలో స్వీకరించిన దరఖాస్తులన్నింటినీ భూ భారతిలో పరిష్కరిస్తామని, జూన్ 2 నుండి భూ భారతి పోర్టల్ పూర్తిస్థాయిలో అమలులోకి రానుందని తెలిపారు.అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, నల్గొండ ఆర్ డి ఓ వై .అశోక్ రెడ్డి, తహసిల్దార్ ప్రసాద్ లు భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.కాగా రైతులు శంకర్ రెడ్డి ,ధననాయక్ ,నాగేశ్వరరావు తదితరులు మాట్లాడారు. అనంతరం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన నూతన కంప్యూటర్ ల్యాబ్ ను శాసనసభ్యులు, జిల్లా కలెక్టర్ ప్రారంభించారు. కట్టంగూరు మండల ప్రత్యేక అధికారి, జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎంపీడీవో, తదితరులు హాజరయ్యారు.






## ఎమ్మెల్సీ శంకర్ నాయక్ నుసన్మానించిన గోవర్ధన



**అక్షిత న్యూస్, వేములపల్లి:**

తెలంగాణ శాసన మండలి సభ్యులుగా ఎమ్మెల్యేల కోటాలో ఏకగ్రీవంగా ఎన్నికైన కేతావత్ శంకర్ నాయక్ ను బుధవారం వేములపల్లి మండల ప్రజా పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ. నల్లగొండ జిల్లా ఎంపీటీసీల ఫోరం వైస్ ప్రెసిడెంట్ పాదూరు గోవర్ధన మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ కు ఆమె శాలువా కప్పి సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తి పదవీ బాధ్యతలు

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ, జనగాం( కోర్టు) జనగామ జిల్లా



ప్రధాన న్యాయమూర్తి ప్రిన్సిపల్ డిస్ట్రిక్ట్ అండ్ సెషన్స్ జడ్జ్, చైర్మన్ జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ బి. ప్రతిమ... బుధవారం రోజున పదవీ బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి బి. ప్రతిమ గారికి జిల్లా న్యాయ సేవధికారి సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ సి. విక్రమ్, సీనియర్ సివిల్ జడ్జ్ సుచరిత, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి జి. శశి, జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి కే. సందీప స్వాగతం పలికారు. ఈ కార్యక్రమానికి జిల్లా న్యాయ సేవ అధికారి సంస్థ సిబ్బంది, కోర్టు సిబ్బంది, జనగామ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డి. హరి ప్రసాద్ యాదవ్, బార్ సభ్యులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

# వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలి: జిల్లా కలెక్టర్

వరంగల్, అక్షిత బ్యూరో:



ఇందిరమ్మ ఇండ్ల వెరిఫికేషన్ పారదర్శకంగా జరగాలని ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపికకు నియమితులైన వెరిఫికేషన్ అధికారులకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులను ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన నివేదికల ననుసరించి అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేయుట, పరిశీలించుటకు ఎంపీడీవోలు ఎ.ఈ, ఏ.ఓ.,ఎంపీవో లను టీం గా ఏర్పాటు చేసిన బృందానికి పర్యవేక్షణ అధికారిగా మండలాల ప్రత్యేక అధికారులుగా ఉంటారని, జిల్లాలోని 11 మండలాలతో పాటు మున్సిపాలిటీలను కలిపి మొత్తం 86 మంది వెరిఫికేషన్ అధికారులను నియమించడం జరిగిందని, ఈ మొత్తం ప్రక్రియ ఏప్రిల్ 30 వరకు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. లబ్ధిదారుల ఎంపికలో వెరిఫికేషన్ అధికారులు ప్రభుత్వ మార్గదర్శకాలను పాటించాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు వెరిఫికేషన్ లిస్టు లో ఉన్న వాటి వివరాలను నమోదు చేయాలన్నారు. ఏవైనా సందేహాలు ఉన్నట్లయితే రిమార్క్స్ కాలమ్ లో నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ ప్రక్రియను గడువులోగా పూర్తి చేయాలన్నారు. వెరిఫికేషన్ అధికారులు ఏవైన సందేహాలు ఉన్నట్లయితే ఎంపీడీవో, హౌసింగ్ పీడీల ద్వారా అడిగి నివృత్తి చేసుకోవాలన్నారు. వెరిఫికేషన్ కోసం క్షేత్రస్థాయికి వెళ్ళినప్పుడు చుట్టుపక్కల వారిని కూడా అర్హులా కాదా అనేది విచారించాలని, వివరాలు అన్నీ కూడా సరిగా నమోదు చేయాలన్నారు. వెరిఫికేషన్ లో ఎలాంటి తప్పులు చోటుచేసుకోకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు పథకానికి అర్హులైన అత్యంత నిరుపేదలు, అసలు ఇల్లు లేని వారిని ఎంపిక చేయాలన్నారు. వేసవి వడగాలుల దృష్ట్యా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ఉపాధి పనులు మరే ఇతర పనులకు వెళ్ళే అవకాశం ఉన్నందున వెరిఫికేషన్ టీం లబ్ధిదారులు ఇంటివద్ద ఉన్న సమయంలో వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ వెరిఫికేషన్ టీం లకు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా, మున్సిపల్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే లు ఐడి కార్డ్స్, క్యాప్స్ అందజేశారుఈ సమావేశంలో అదనపు కలెక్టర్ జి. సంధ్యా రాణి, డిఆర్ఓ విజయలక్ష్మి, జడ్పి సీఈవో రాం రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి అనురాధ, హౌసింగ్ పిడి గణపతి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ ప్రసూన రాణి, జిల్లా అధికారులు, ఎంపీడీవో, ఎంపీవోలు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ మహా ధర్నాను జయప్రదం చేయండి

## సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపు

ఆలేరు, అక్షిత ప్రతినిధి :ఆత్మకూర్ ఎం :

యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రజా సమస్యల పరిష్కారం కొరకు డిమాండ్ చేస్తూ ఏప్రిల్ 28వ తేదీన సిపిఎం ఆధ్వర్యంలో చలో కలెక్టరేట్ మహాధర్నాను నిర్వహించడం జరుగుతుందని ఈ ధర్నాలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం మండల కార్యదర్శి వేముల బిక్షం పిలుపునిచ్చారు. ఆత్మకూరు మండల కేంద్రంలో మహాధర్నా కరపత్రం ఆవిష్కరించి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఏప్రిల్ 28న యాదాద్రి భువనగిరి జిల్లా ప్రజా సమస్యల సాధనకై చలో కలెక్టరేట్ నిర్వహిస్తున్నామని తెలిపారు. భునగిరి జిల్లా పార్టీ కార్యాలయం నుండి ఉదయం 11 గంటలకు పాదయాత్ర ప్రారంభించి కలెక్టరేట్ మహాధర్నా వరకు చేరుకుంటుందని తెలిపారు. పాలకులు మారిన పాలన తీరు మారడం లేదని ప్రజా సమస్యలపై సమగ్ర ప్రణాళిక లేక అనేక సమస్యలు పెండింగ్ లోనే ఉన్నాయని ప్రాధాన్యత క్రమంలో చేపట్టాల్సిన సమస్యలు పాలకులకు చిత్తశుద్ధి లేకపోవడంతో ఏళ్ల తరబడి నాన్చుతున్న వైనం ఉందన్నారు. జిల్లాలో సాగునీటి సమస్య కీలకంగా మారి ఈ ప్రాంత ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తుందని బసవపురం రిజర్వాయర్ పనులు రెండు దశాబ్దాలు కావస్తున్న పూర్తి చేసి సాగునీరు అందించలేక పోయారన్నారు. మూసి జల కాలుష్యంతో ప్రజల బ్రతుకులు ఆగమవుతున్న ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టలేకపోతున్నారని విమర్శించారు. ఈ ప్రాంత రైతులకు సాగునీరు అందించే ఉద్దేశంతో గత 20 సంవత్సరాల క్రితం ప్రారంభమైన బునాది గాని కాల్వ పనులు నేటికీ పూర్తి చేయలేకపోయారని నిధుల ప్రకటన తప్ప ఆచరణలో పనులు పూర్తిచేసి నీరును అందించలేకపోయారని కనీసం ఎప్పటి వరకు పూర్తి చేస్తారో ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను 24 గంటల వైద్య సేవా కేంద్రాలుగా మార్చాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో రాజకీయ జోక్యాన్ని నివారించి అధికారుల ద్వారా లబ్ధిదారులు ఎంపిక జరగాలని డిమాండ్ చేశారు. 28న జరిగే ఈ మహా ధర్నాకు జిల్లావ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకులు, వంటి పెంటి గోపాల్ రెడ్డి, రచ్చ గోవర్ధన్, గుండెబోయిన స్వామి , నాయిని రామ్ రెడ్డి, మల్లెల శ్రీశైలం, నాయిని కృష్ణారెడ్డి, బిక్షం, లోడి చంద్రయ్య, యాట వెంకన్న, కన్నెబోయిన స్వామి, ఏపూరి బుగ్గ రాములు, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా గ్రాడ్యేషన్ డే

## వెల్మగూడెం ప్రాథమిక పాఠశాలలో సంబరాలు



పెద్దవూర, అక్షిత న్యూస్ :

మండలంలోని వెల్మగూడెం ప్రాథమిక పాఠశాలలో బుధవారం గ్రాడ్యుయేషన్ డే ప్రధానో పాధ్యాయులు మన్నెం వెంకిటేశ్వర్లు అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖధికారి తరి రాము హాజరై విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు, పట్టాలు ప్రదానం చేసి ఆ విద్యార్థిని విద్యార్థులను సత్కరించారు. ఈసందర్బంగా ఎంఈఓ మాట్లాడుతూ విద్యార్థుల్లో నూతన ఉత్సాహాన్ని, ఉత్తేజాన్ని చిన్ననాటి నుంచి పెంపొందింప చేయడానికి ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాలు ఎంతో దోహదం చేస్తాయని తెలిపారు. అలాగే విద్యార్థుల్లో నైపుణ్యాన్ని వెలికి తీసి వారి భవిష్యత్తుకు ఉపాధ్యాయులు బాటలు వేయాలని ఆకాంక్షిస్తూ, పట్టాలు పొందిన విద్యార్థులను అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తున్నామని, తల్లితండ్రులు ఈ అవకాశం ను సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ భాషిపాక లక్ష్మి సురేందర్, పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు మహమ్మద్ రహీం, నామిరెడ్డి ప్రశాంతి, ఉప్పునూతల వెంకయ్య, మధ్యాహ్న భోజన ఏజెన్సీ సిబ్బంది గ్రామస్తులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

## మండల నాయకులు శనిగరం లక్ష్మణ్

చేర్యాల, అక్షిత ప్రతినిధి:

ఈనెల 27న చలో వరంగల్ బిఆర్ఎస్ పార్టీ నిర్వహిస్తున్న 25 రజతోత్సవ సభకు, చేర్యాల మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ రక్త కుటుంబ సభ్యులు అందరూ హాజరు ఈ బహిరంగ



సభను విజయవంతం చేయాలని చేర్యాల మండల నాయకులు శనిగరం లక్ష్మణ్ కోరారు. బుధవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ గత 24 సంవత్సరాలుగా ప్రజల మన్నలను, ఆదరాభిమానాలను చూరకొని, విజయవంతంగా 25 వ సంవత్సరం లోకి అడుగిడుతున్న సందర్భంగా, ప్రతీ ఒక్కరూ బిఆర్ ఎస్ రజతోత్సవ వేడుకకు హాజరై ఈ సభను విజయవంతంగా చేయాలని పిలుపునిచ్చారు.

# రైతులకు వ్యతిరేక విధానాలతో ప్రభుత్వ పాలన

## బిజెపి నల్లగొండ పార్లమెంట్ కేంద్ర సంక్షేమ పథకాల పర్యవేక్షణ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు



**అక్షిత న్యూస్ అనంతగిరి**

రాష్ట్ర ప్రభుత్వ అసమర్ధతను రైతు వ్యతిరేక విధానాలతో ప్రభుత్వం పాలన చేస్తుందనీ బిజెపి నల్లగొండ పార్లమెంట్ కేంద్ర సంక్షేమ పథకాల పర్యవేక్షణ అధ్యక్షులు వంగవీటి శ్రీనివాసరావు అన్నారు అనంతగిరి మండల పరిధిలోని గొంద్రియాల గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల వ్యాప్తంగా బీజేపీ బృందం వాయిల శింగవరం, త్రిపురవరం, కొత్త గోల్ తండా , అమీనా బాద్ , గొంద్రియాల ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించటం జరిగిందన్నారు ప్రధానంగా రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రబీ వరి దాన్యం అమ్మకానికి తీసుకురాకపోవటానికి అనేక కారణాలు ఉన్నాయని తెలిపారు కొనుగోలు కేంద్రాలలో సరైన



సౌకర్యాలు లేకపోవడం మరియు తేమ విషయంలో , తాలు ఉన్నదని తూర్పాలు పోయాలని అనేక సాకులతో ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఇదే ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అదే మిల్లరు దిగుమతి చేసుకొని వెంటనే డబ్బులు చెల్లిస్తున్నారని తెలియజేశారు వివిధ సమస్యలతో ఇబ్బందిపడి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో ధాన్యం అమ్మితే నగదు చెల్లింపు విషయంలో అనేక ఇబ్బందులకు గురవుతున్నారు దీనిని దృష్టిలో పెట్టుకొని రైతు బయట మార్కెట్ కన్నా ఐకెపి సెంటర్లో అమ్మితే అదనంగా 500 రూపాయలు సన్న రకాలకు బోనస్ ఇస్తామని చెప్పిన, అమ్మే పరిస్థితి లేదన్నారు. ఈరోజు ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి జరిగేది మరొకటని విమర్శించారు రాష్ట్రంలో ప్రభుత్వం మీద నమ్మకం పోయిందనీ రైతులకు రాష్ట్రవ్యాప్తంగా 48 లక్షల హెక్టార్లలో కోటీ 10 లక్షలు మెట్రిక్ టన్నుల ధాన్యం పండినదని వ్యవసాయ శాఖ వారు చెబుతున్నారనీ ప్రభుత్వము అందులో రైతు అవసరాలకు పోను 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని బహిరంగంగా ప్రభుత్వం ప్రకటిస్తుందనీ 18 ఏప్రిల్ వరకు రాష్ట్రంలో ఉన్న ఎనిమిది వేల రెండు వందల ఐకెపి సెంటర్ల ద్వారా కొనుగోలు చేసినది 8 లక్షల 71 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశారనీ వారం రోజుల్లో ఐకెపి సెంటర్లకు ఒక్క గింజ ధాన్యం కూడా రాలేదు అంటే ఈ రబీ సీజన్ మొత్తంలో ప్రభుత్వం చెప్పిన 70 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలులో 10 లక్షల టన్నులు కూడా కొనుగోలు చేయలేని పరిస్థితి ఉంటే రైతు పండిన పంటను తక్కువ ధర కైనా బహిరంగంగా ప్రైవేటు వ్యక్తులకు అమ్ముటకు సుముఖంగా ఉన్నారు కానీ ప్రభుత్వము సన్నరకాలకు 500 రూపాయలు ఎం ఎస్ పి ధరల మీద బోనస్సు ఇస్తానన్న ఒక ఎకరానికి 15 వేల రూపాయలు అదనంగా ఇస్తాం అన్నా ఐకేపి సెంటర్ల ద్వారా ధాన్యం రైతులు అమ్మటానికి సుముఖంగా లేదంటే ఆ యొక్క ఐకెపి సెంటర్లలో ఏ విధమైన విధానం ఉన్నదో ఏ విధమైన ఇబ్బంది ఉన్నదో అందుకొరకే తక్కువ ధరకైన బహిరంగంగా మార్కెట్లో రైతులు అమ్ముతున్నారంటే ఇది ప్రభుత్వ లోపమా రైతుల లోపమా కావున భవిష్యత్తులో కూడా ఈ విధానం మీద ఆలోచన చేసి ఈ రోజున రాష్ట్రవ్యాప్తంగా గత సంవత్సరంన్నర నుండి అకాల వర్షాలు కురిసి చేతికి వచ్చిన పంటలో నష్టపోయినారని రాష్ట్ర ప్రభుత్వము గతంలో రాష్ట్రాన్ని పాలించిన పార్టీ కూడా ఈ విధంగానే రైతుల విషయాలలో వారికి వారి పంటకు బీమా సౌకర్యంలో మొండివైఖరి అవలంబించడం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజనను అమలు చేయకపోవటం వలన ఈ రోజున రాష్ట్రంలో అనేక రకాలుగా రైతులు పంట నష్టపోవడం జరుగుతుంది ఏడాదిన్నర నుంచి పాలిస్తున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వము రైతులకు జరిగిన పంట నష్టపరిహారాన్ని సరి అయిన విధంగా ఇవ్వలేకపోయింది గత సంవత్సరం ఆగస్టు సెప్టెంబర్ లో వచ్చిన తుఫాను ద్వారా ములుగు ఖమ్మం నల్లగొండ ఉమ్మడి జిల్లాలలో జరిగిన పంట నష్టానికి ఎ స్డీ ఆర్ ఫ్ నిధుల నుండి 231 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వానికి మంజూరు చేయడం జరిగినదనీ 2024 -25 సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తు నిధులు అన్ని రాష్ట్రాలకు కలిపి 18 వేల 670 కోట్ల రూపాయలు డిపాజిట్ చేయడం జరిగిందన్నారు అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రానికి ఎన్ డి ఆర్ ఎఫ్, ఎస్ డీ ఆర్ ఎఫ్ నిధుల ద్వారా ఈరోజు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఖాతాలో 412 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగినదనీ కేంద్ర ప్రభుత్వం రైతు ప్రభుత్వానికి మరియు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము అమలు చేయాలని తెలిపారు ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎడ్లపల్లి వెంకట నరసయ్య, జిల్లా ఓబీసీ మోర్చా ఉపాధ్యక్షులు మునగాల శ్రీనివాసరావు బీజేపీ మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు యడ్లపల్లి రామారావు ఎస్.కె యాకూబ్ శీలం సైదులు శివరావు మొదలగు పాల్గొన్నారు.



## శ్రీ సాయి సేవా సమితి ఆధ్వర్యంలో చలివేంద్రం ప్రారంభం



**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూరు (ఎం) : మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్లో ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా శ్రీ సాయి సేవ సమితి ఆధ్వర్యంలో రైతులకు హమాలీ కూలీలకు మార్కెట్ కి వచ్చే ప్రజలకు ఉపయోగపడే విధంగా..... వారి దాహార్తిని తీర్చాలని సామాజిక దృక్పథంతో శ్రీ సాయి సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలలో భాగంగా ఈరోజు చలివేంద్రాన్ని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమంలో అధ్యక్షురాలు బీసు ధనలక్ష్మి, సోలిపురం అరుణ, రంగస్వామి గౌడ్, మరియు హమాలీ కూలీలు, రైతులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కాశ్మీర్లోని పహల్గాంలో జరిగిన ఉగ్రవాద దాడిని తీవ్రంగా ఖండించిన ఖమ్మం జిల్లా టీజీఈ జేఏసీ



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

జమ్ము కాశ్మీర్లోని పహల్గాం లో పర్యాటకులపై ఉగ్రవాదులు దాడి చేయడాన్ని పిరికిపంద చర్యగా టీజీఈ జేఏసీ చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు కన్వీనర్ కస్తాల సత్యనారాయణ తీవ్రంగా ఖండించారు.కాల్పుల్లో మృతి చెందిన వారికి సంతాప సూచకంగా కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి నివాళి అర్పించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ టీజీవోస్ కార్యదర్శి మోదుగు వేలాద్రి టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యవర్గం మరియు టీజిఓస్ జిల్లా కార్యవర్గం టీజీఈ జేఏసీ మహిళా విభాగం పాల్గొన్నారు.

## నేడు నడిగూడెంలో కరెంట్ సరఫరా నిలిపివేత

**నడిగూడెం, అక్షిత న్యూస్:**

నేడు నడిగూడెంలో ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని మండల విద్యుత్ అధికారి కె. సైదయ్య బుధవారం తెలిపారు. నడిగూడెం సబ్ స్టేషన్ పరిధిలో లెవెన్ కె.వి నడిగూడెం ఏజీఎల్ ఫీడర్,లెవెన్ కె.వి లైన్ కు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించే కార్యక్రమం ఉన్నందున విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని కోరారు.

# గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సమస్యల పరిష్కారం

**-మైనారిటి హక్కుల సాధన కోసం... హమ్.. సబ్... ఏక్... హై**

**-దేవుడి మాన్యాలైన వక్ఫ్ భూములపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదు**

**-ప్రభుత్వ ఏర్పాటు అధికార పీఠ అధిరోహణ కృషికి దిశగా ముస్లిం మైనారిటీల పాత్ర కీలకం**

**-ముస్లింలకు ఫలాలు శూన్యం : రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలీ**

**-డా. బి ఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా మా సంఘ కార్యక్రమాలు**

**-సయ్యద్ సాధిక్ అలి అధ్వర్యంలో ముస్లిం మైనారిటీ నేతల సన్నాహక సదస్సులో వక్తలు**

**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

మైనారీటి హక్కుల సాధన జరగాలంటే గాంధేయవాద ఐక్య ఉద్యమాలతోనే సాధ్యం అని వక్తలు ప్రముఖ వైద్యులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ డాక్టర్ కేవీ కృష్ణారావు ప్రముఖ కవి రచయిత సీనియర్ జర్నలిస్ట్ ప్రసేన్ రూరల్ సీఐ రాజు అన్నారు.బుధవారం ఖమ్మం సంఘ కార్యాలయంలో జరిగిన నాలుగు మండలాల సన్నాహక సదస్సులో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు.మైనారిటీల హక్కుల సాధన వక్ఫ్ భూముల సవరణ చట్ట%శీ% రద్దు అంశాలలో రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ గాంధేయ మార్గంలో శాంతియుతంగా ఉద్యమిస్తూ హక్కులను సాధించుకునే దిశగా రాజ్యాంగ పరిరక్షణ వేదిక కృషి చేస్తుందని అందుకు తమ సలహాలు సూచనలతో పాటు సహాయ సహకారాలను అందిస్తామని వారన్నారు.గడ్డిపోచలను మోకుతాడు వలె దృఢంగా మన ఐక్యతకు నిదర్శనంగా నిలవాలనివారు ఆకాంక్షించారు.డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఈ వేదిక కార్యక్రమాల నిర్వహణ ఉండటం అభినందనీయమని వారు ఉద్ఘాటించారు.వక్ఫ్ బోర్డ్ సవరణ బిల్లు చట్టంను కేంద్రం తక్షణమే రద్దు చేసుకోవాలని వారు కేంద్రాన్ని కోరారు. సమస్యల పరిష్కారం కోసం బహు జనుల%శీ%తా ఈ వేదిక ద్వారా తమ గళాన్ని స్వరాన్ని శాంతి మార్గంలో వినిపించాలని సూచి%శీ%చారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ వేదిక ఫౌండర్ సయ్యద్ సాధిక్ అలి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పరిధిలో గల పలు సమస్యల పరిష్కారం ముస్లిం మైనారిటీల ఆత్మ గౌరవ రక్షణ కోసం దేశవ్యాప్త శాంతి ఉద్యమాలకు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ఆలోచనలకు అనుగుణంగా తమ సంఘం పనిచేస్తూ ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కృషి చేస్తామని ఆయన అన్నారు.కేంద్ర ప్రభుత్వం ముస్లిం మైనారిటీల సంక్షేమ పథకాల అమలు పథకాల ప్రవేశంలో సవతి తల్లి ప్రేమను చూపుతుందని ఆయన విమర్శించారు.ముస్లిం మైనార్టీలకు చెందిన సంక్షేమ పథకాలలో సబ్ ప్లాన్ ను కేటాయిస్తే ముస్లిం మైనార్టీల కోసం నిధులు కేటాయించ బడతాయని ఆ నిధులు దారి మల్లె అవకాశం ఉండదని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు.కేంద్ర ప్రభుత్వం మైనార్టీలకు చెందిన ముస్లిం కార్పొరేషన్ సంస్థలకు నిధులు కేటాయిస్తే ముస్లిం మైనార్టీల ఆర్థికాభివృద్ధికి దోహద పడుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.అదేవిధంగా ముస్లింలకు చెందిన వక్ఫ్ భూములు (దేవుడి మాన్యాలు)లను ముస్లిం మైనార్టీల నుంచి లాక్కునే హక్కు కానీ ముస్లిం మైనార్టీలకు చెందిన ఈ వక్ఫ్ భూములలో ముస్లిమేతరులను సభ్యులుగా చేరుస్తూ తీసుకునే నిర్ణయాలు కానీ ముమ్మాటికి సరికాదని హెచ్చరించారు.భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించక ముందు నుంచే రాజులు దేవుడు మాన్యాల పేరుతో హిందువులు సైతం దేవాధాయా భూములుగా పీర్ల చావిడికి దర్గాలకు మసీదులకు భూములను ధారాదత్తం చేశారని ఆయన గుర్తు చేశారు..వక్ఫ్ భూములు ఏ ప్రభుత్వానికి చెందిన భూములు కావని వక్ఫ్ భూములలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల జోక్యం తగదని ఆయన హెచ్చరించారు.కేంద్ర ప్రభుత్వం వక్ఫ్ భూములకు చెందిన సవరణ చట్టంను తక్షణమే రద్దుచేసి ముస్లిం మైనార్టీల ఆత్మ గౌరవంను కాపాడే విధంగా కృషి చేయాలని సూచించారు.

భారతదేశ వ్యాప్తంగా ఏ పార్టీ నేత అయినా అధికార పీఠాన్ని అధిరోహించాలంటే ముస్లిం మైనార్టీల కృషితోనే సాధ్యం అయిందని అన్నారు. కానీ శ్రమ తప్ప ఫలాలు మాత్రం ముస్లి%శీ% మైనారిటీలకు దక్కడం లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నాలుగు మండలాల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు ఆయన శాలువాలు జ్ఞాపకాలతో ఘనంగా సత్కరించారు.అనంతరం నూతనంగా నియమితులైన కమిటీ నేతలు సాదిక్ అలిని శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ సన్నాహక సదస్సులో పలు మండలాల అధ్యక్షులు నేలకొండపల్లి అధ్యక్ష,కార్యదర్శులు సుభాని మియా అహ్మద్ మియా మండల అధ్యక్ష కార్యదర్శులు తిరుమలాయపాలెం మండల అధ్యక్ష కార్యదర్శులు సయ్యద్ సైదా సాహెబ్ సుభాన్ ఖమ్మం రూరల్ మండలం అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ గౌస్ పాషా షేక్ హుస్సేన్ కూసుమంచి మండల అధ్యక్ష కార్యదర్శులు మొహమ్మద్ సైదా పాషా మహమ్మద్ రషీద్ మౌలానా పాల్గొన్నారు. సదస్సులో ప్రసంగించిన వారిలో డాక్టర్ నజీరుద్దీన్ హుస్సేన్ మౌలానా యాసిన్ అలీమ్ ఆరిఫ్ గౌస్ ఖాసీం జబ్బార్ రషీద్ ఇబ్రహీం ఖాన్ వున్నారు. ఈ సదస్సులో నాయకులు ఖాజామియా అబ్దుల్ సోందుమియా ఇబ్రహీం హుస్సేన్ లతీఫ్ మౌలానా సయ్యద్ తదితరులు పాల్గొన్నారు.



# పల్లెర్లలో బడి-బాట కార్యక్రమం

**ప్రైవేట్ బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు**



**ఆలేరు, అక్షిత ప్రతినిధి :**

ఆత్మకూర్ (ఎం) : మండల పరిధిలోగల పల్లెర్ల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడి–బాట కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జడ్.పి.హెచ్.ఎస్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రైవేటు బడి వద్దు ప్రభుత్వ బడి ముద్దు అనే నినాదంతో గ్రామ ప్రజలకు ప్రభుత్వ బడి మీద ప్రభుత్వం అందించే సౌకర్యాలు గురించి వివరించారు.గత అనేక సంవత్సరాలుగా పల్లెర్ల మరియు పల్లెర్ల చుట్టూ ఉన్న విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించి ఎంతోమంది విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలిపిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పల్లెర్లలో చిన్నారులు చేర్పించాలని అన్నారు. విద్యార్థులకు డిజిటల్ తరగతి బోధన, కంప్యూటర్ తరగతులు, క్విజ్ మరియు ఉపన్యాసము బాలసబ ద్వారా నిర్వహించడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు డాక్టర్ శ్రీనివాసరావు, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు సోమయ్య, మాజీ జెడ్పిటిసి కోడిత్యాల నరేంద్ర గుప్తా, గ్రామ ప్రజలు పొడుగు వెంకటేష్, సోలిపురం ప్రతాపరెడ్డి, కంబాలపల్లి కిష్టయ్య, ఉపాధ్యాయులు వెంకట నరసయ్య, శంకర్, షమీమ్మ, విజయ్ కుమార్ రెడ్డి, త్యాగరాజు, శేఖర్, షమీం, సమీనా, నాగమల్లు, రవీందర్, విజయ, మోహన్, వేణు గ్రామ ప్రజలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఏఐసీసీ ఇన్చార్జి ని కలిసిన రాష్ట్ర నాయకులు భీమా లక్ష్మణ్

**చేర్యాల, అక్షిత ప్రతినిధి:**

రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు బీమా లక్ష్మణ్ ముదిరాజు , బుధవారం హైదరాబాదులో ఏఐసీసీ ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్ ని మర్యాదపూర్వకంగా కలిసి, కలియుగ దైవమైన శ్రీ తిరుమల తిరుపతి వెంకటేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాన్ని అందజేశారు. అనంతరం పలు అంశాలపై మీనాక్షి నటరాజన్ కు వివరించి తెలిపారు. భీమా లక్ష్మణ్ తెలిపిన విషయాలపై ఆమె వాటిని క్షుణ్ణంగా విని, అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలిస్తానని హామీ ఇచ్చారని, అంతేకాక ముదిరాజుల కులానికి మన కాంగ్రెస్ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని మీనాక్షి నటరాజన్ స్పష్టంగా తెలియజేశారని భీమా లక్ష్మణ్ అన్నారు.



# భూ సమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులలో దరఖాస్తు చేసుకోవాలి

## -ఎస్డీసి పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి రాజేశ్వరి

## -భూ భారతి చట్టంతో భూ సమస్యలు వేగంగా పరిష్కారం



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని అమల్లోకి తెచ్చిందని గ్రామాల్లో చేపడుతున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకోవాలని ఎస్డీసి పాలేరు నియోజకవర్గ నోడల్ అధికారిణి ఎం. రాజేశ్వరి తెలిపారు. సోమవారం నేలకొండపల్లి మండలం బుద్దారం గువ్వలగూడెం గ్రామాలలో చేపట్టిన రెవెన్యూ సదస్సులను నియోజకవర్గ నోడల్ అధికారిణి తనిఖీలు చేశారు. ఈ సందర్భంగా భూ సమస్యలకు సంబంధించి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ నిర్వహిస్తున్న రిజిస్టర్లు దరఖాస్తుదారులకు ఇస్తున్న రశీదు ఏ ఏ సమస్యలపై దరఖాస్తులు వస్తున్నది పరిశీలించారు. సమస్యల పరిష్కారానికి దరఖాస్తు చేసుకుంటున్న రైతులతో సమస్యలు అడిగి తెలుసుకుని భూ భారతి చట్టంపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా నియోజకవర్గ నోడల్ అధికారిణి మాట్లాడుతూ రైతులకు తమ భూముల విషయంలో ఉన్న అభద్రత భావాన్ని తావు నీయకుండా జవాబుదారుతనాన్ని పెంచేందుకు భూ భారతి చట్టాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. కొత్త చట్టం ద్వారా లావాదేవీల సేవలు రిజిస్ట్రేషన్ ముటేషన్ నిషేధిత భూములు ఆర్ఓఆర్ మార్పులు చేర్పులు వంటి సేవలు సులభతరం అవుతాయని తెలిపారు. రైతులకు అధికారులకు సులభంగా అర్థం అయ్యేలా సామాన్య గ్రామీణ ప్రజల రైతుల సమస్యలు పరిష్కారం అయ్యేలా భూ భారతి చట్టం ఉందన్నారు.హక్కుల రికార్డులలో తప్పుల సవరణకు భూ భారతి లో అవకాశం ఉందన్నారు. పెండింగ్ సాదా బైనామా దరఖాస్తుల పరిష్కారం లభిస్తుందన్నారు. భూమి హక్కులు ఏ విధంగా సంక్రమించిన మ్యుటేషన్ చేసి రికార్డులలో నమోదు చేయవచ్చున్నారు.భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి చట్టంలో రెండు అంచెల అప్పీల్ వ్యవస్థ ఉందని ఇంచార్జ్ కలెక్టర్ తెలిపారు. భూదార్ కార్డుల జారీ జరుగుతుందన్నారు. రైతులకు ఉచిత న్యాయ సహాయం లభిస్తుందని తెలిపారు. గ్రామ రెవెన్యూ రికార్డుల నిర్వహణ ఉంటుందని మోసపూరితంగా హక్కుల రికార్డులు మార్చి ఎవరైనా ప్రభుత్వ భూదాన్ అసైన్డ్ ఎండోమెంట్ వక్ఫ్ భూములకు పట్టాలు పొందితే రద్దుచేసే అధికారం చట్టంలో ఉందన్నారు.హక్కుల రికార్డుల్లో తప్పుల సవరణకు భూమి హక్కులు ఉంది రికార్డులో లేనివారు హక్కుల రికార్డులో నమోదు చేయించుకోవడానికి కొత్త చట్టం వచ్చిన సంవత్సరం లోగా దరఖాస్తు చేసుకోవాలని నోడల్ అధికారిణి అన్నారు.బుద్దారం గ్రామంలో చేపట్టిన రెవెన్యూ సదస్సులో భూ సమస్యలకు సంబంధించి 69 గువ్వలగూడెం గ్రామానికి సంబంధించి 63 దరఖాస్తులు అధికారులు స్వీకరించారు. స్వీకరించిన దరఖాస్తులకు అధికారులు రశీదులు అందజేశారు.ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల తహసీల్దార్ వెంకటేశ్వర్లు తహసీల్దార్ తఫజ్జుల్ హుస్సేన్ నాయబ్ తహసీల్దార్ సయ్యద్ ఇమ్రాన్ ఆర్ఐ లు మధు రవి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మండుటెండలో పది రోజులుగా దీక్షలు చేస్తున్న వరంగల్ తూర్పు జర్నలిస్టులు

## సమస్య పరిష్కారం అయ్యేదాకా పోరాటం విరమించేది లేదంటున్న జర్నలిస్టులు

## జర్నలిస్టుల న్యాయమైన పోరాటాలకు మద్దతు ఇయ్యని సంఘాలు ఎవరి పక్షమో తేల్చుకోవాలి

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ తూర్పు జర్నలిస్టులు గత పది రోజులుగా చేస్తున్న రిలే నిరాహార దీక్షలు కానీ నేటికీ స్పందించని ప్రభుత్వం మండుటెండలో 40 డిగ్రీలు దాటిన కూడా జర్నలిస్టులు తమ హక్కుల కోసం చేస్తున్న దీక్షలకు ప్రజా,పౌర సంఘాలు మద్దతు పలుకుతున్నాయి. జర్నలిస్టుల రిలే నిరాహార దీక్షలకు గత పది రోజులుగా మద్దతిస్తున్న వివిధ రాజకీయ పార్టీలు పౌర ప్రజా సంఘాలు రాజకీయ పార్టీల నేతలు తమ సంఘీభావం ప్రకటించి భవిష్యత్తులో ఈ సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి జిల్లా కలెక్టరేట్ ను సైతం ముట్టడించేందుకు రాజకీయ పార్టీలు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ప్రజా సమస్యలు ఎప్పటికప్పుడు ప్రభుత్వాలకు తెలియజేస్తూ నోరులేని వారి మాటగా ప్రభుత్వాలను నిలదీస్తున్న జర్నలిస్టు సమాజానికి ఈ రకమైన సమస్య గత పది రోజులుగా చేస్తున్న నిరాహార దీక్షలకు ప్రభుత్వం స్పందించకపోవడం పట్ల ఉద్యమాలు తీవ్రతరం చేయనున్నట్లు తెలిపారు. జర్నలిస్టులు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినా సానుకూలమైన తక్షణ పరిష్కారం చూపకపోవడం విచారకరమని అందుకే సమస్యను అన్ని పక్షాలను ఏకం చేసి ఉధృతం చేయబోతున్నట్లు ఇప్పటికైనా తూర్పు జర్నలిస్టుల కోసం నిర్మించిన ఇండ్లను అధికారికంగా ప్రబుత్వం అధికారులు జిల్లా యంత్రాంగం ప్రారంభించి ఆరుగురికి ఇచ్చి ,ఈ ప్రభుత్వం ఆలస్యం చేయడం ప్రజా దానం వృధా చేయడమే అన్నారు.ఈ కార్యక్రమంలో వరంగల్ తూర్పు వర్కింగ్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు, అధ్యాపకులకు అభినందనలు



**నడిగూడెం, అక్షిత న్యూస్:**

ఇంటర్ ఫలితాల్లో నడిగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు జిల్లాలోనే మొదటి స్థానంలో నిలవడం పట్ల కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ బుధవారం కళాశాలలో విద్యార్థులను,అధ్యాపకులను అభినందించారు.. వచ్చే విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు అధ్యాపకులు కృషి చేయాలని కోరారు..ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించారు.కళాశాల అధ్యాపకులు జాన్ పాషా,శ్రీధర్,కృష్ణ, మహేష్,వెంకటేశ్వరరావు, నాగరాజు, ఉపేందర్ ,ఈశ్వర్ ,వీరన్న, మణి, రవి వర్మ పాల్గొన్నారు.

# ఉచిత మంచి నీటి కేంద్రంను ప్రారంభించిన జగదీశ్వర్ గౌడ్..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

వేసవిలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు ఏర్పాటు చేయబడిన ఉచిత మంచినీటి కేంద్రాన్ని ప్రారంభించిన శేరిలింగంపల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,గ్రేటర్ హైదరాబాద్ స్టాండింగ్ కమిటీ సభ్యులు వి.జగదీశ్వర్ గౌడ్. గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల అపర్ణ జెనిత్ గేటెడ్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శేరిలింగంపల్లి నియోజకవర్గం సీనియర్ నాయకులు,అపర్ణ జెనిత్ గేటెడ్ కమ్యూనిటీ సభ్యులతో కలిసి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రారంభించారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవిలో ప్రజలకు మంచి నీరు అందించేందుకు కృషి చేస్తూ ముందుకు వచ్చిన నిర్వాహకులకు ధన్యవాదాలు,అభినందనలు తెలిపారు. .ప్రజలు,వ్యాపారస్తులకు చలివేంద్రం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ఎండాకాలం పూర్తి అయ్యేంతవరకు చలివేంద్రాన్ని కొనసాగించాలని నిర్వాహకులను,సిబ్బందికి సూచించారు.వేసవి దృష్టిలో ఉంచుకొని దాతలు జనసంచారం ఉన్న ప్రాంతాల్లో చలివేంద్రాలు ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని,చలివేంద్రాలను ప్రజలు ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని సూచిం చారు.ఈ కార్యక్రమంలో నాయకులు డిసిసి ఉపాధ్యక్షులు విజయ్ భాస్కర్ రెడ్డి,జావేద్,భరత్, రవి,నరేందర్ రెడ్డి, కిషోర్,శ్రవణ్,ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన పాఠశాల భవన నిర్మాణానికి శంకుస్థాపన..

## పాల్గొన్న పిఏసీ చైర్మన్ అరేకపూడి గాంధీ , కొండాపూర్ కార్పొరేటర్ హమీద్ పటేల్ , జోనల్ కమీషనర్ ఉపేందర్ రెడ్డి .



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

కొండాపూర్ డివిజన్ పరిధిలోని గచ్చిబౌలిలో ప్రభుత్వ ప్రైమరీ %ఉ% హై స్కూల్ ఆవరణలో సీయస్ఆర్ నిధులు ద్వారా, 2 కోట్ల రూపాయలు అంచనా వ్యయంతో నూతన పాఠశాల భవన నిర్మాణం కొరకు బుధ వారం రోజు జీహెచ్ఎంసీ జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , పిఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరేకపూడి గాంధీ , కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ స్థానిక నాయకులతో కలసి శంకుస్థాపన చేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ , కార్పొరేటర్ హమీద్ పటేల్ ,జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి, కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, నీరుడి గణేష్ ముదిరాజ్, శ్రీనివాస్ చౌదరి, మంగళరాపు తిరుపతి పటేల్, నరసింహ సాగర్, బసవరాజు, లక్ష్మి బాయి, బుడుగు తిరుపతి రెడ్డి, తిరుపతి యాదవ్, స్వామి సాగర్, వెంకటి, షణ్ముఖ్, అధికారులు, స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి పుత్రుని కుటుంబానికి మాజీ ఎంపీ నామ సహాయం

## -పద్మశ్రీ వనజీవి రామయ్య దశదిన కర్మ నిమిత్తం నామ ట్రస్ట్ ద్వారా ఆర్థిక సహాయం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఇటీవల పరమపదించిన ప్రముఖ పర్యావరణవేత్త పద్మశ్రీ అవార్డు గ్రహీత వనజీవి రామయ్య దశదిన కర్మ గురువారం జరగనున్న నేపథ్యంలో ఆయన కుటుంబానికి ఆర్థికంగా తోడుగా నిలవాలనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కొంత నగదు సహాయాన్ని అందించారు.ఇటీవల రామయ్య స్వగృహానికి నామ వచ్చినప్పుడు వారి కుటుంబానికి అండగా వుంటానని రామయ్య కుటుంబ సభ్యులకు నామ చెప్పడం జరిగిందని అందులో భాగంగా ఈ సాయాన్ని బుధవారం నాడు ఖమ్మం రూరల్ మండలం రెడ్డిపల్లి లో రామయ్య స్వగృహం లో వారి సతీమణి జానమ్మకు బీఆర్ఎస్ ఖమ్మం రూరల్ మండల అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్ నామ క్యాంప్ కార్యాలయ ఇంచార్జి కనకమేడల సత్యనారాయణ అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వనజీవి రామయ్య పర్యావరణ పరిరక్షణ కోసం చేసిన సేవలు భారతదేశానికి ఆదర్శంగా నిలిచాయన్నారు.చెట్లను మనుషులుగా చూస్తూ వాటిని సంరక్షించడం ఆయన జీవిత ధ్యేయంగా మారిందని పేర్కొన్నారు.ఆయన జీవితం ప్రకృతి పట్ల ప్రేమ పట్టుదల త్యాగానికి చిరునామా అన్నారు.నామ నాగేశ్వరరావు గతంలో కూడా పలు సందర్భాలలో వనజీవి రామయ్య ని వ్యక్తిగతంగా కలుసుకుని ఆయన సేవలను అభినందించారని అంతే కాకుండా వారి చేసే కార్యక్రమాలకు నామ తోడ్పాటు అందజేసిన విషయం ఈ సందర్భంగా గుర్తు చేశారు.దశదిన కర్మకు అవసరమైన ఖర్చులను కొంతవరకూ భరించేందుకు ముందుకొచ్చిన నామ ముత్తయ్య మెమోరియల్ ట్రస్ట్ కి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సమయాల్లో రాజకీయ పార్టీలకు అతీతంగా మానవతా విలువలతో స్పందించటం అభినందనీయం అని పలువురు ప్రజాప్రతినిధులు వ్యాఖ్యానించారు.వనజీవి రామయ్య తన జీవితాంతం వృక్షాలను ప్రేమిస్తూ వాటి పరిరక్షణకే తన జీవితాన్ని అంకితంగా గడిపారని తెలిపారు.వనజీవి రామయ్య మహోన్నత వ్యక్తి అని వారి కుటుంబానికి అండగా నిలవడం మన బాధ్యత అన్నారు.నామ నాగేశ్వరరావు నిరంతరం ప్రజల కోసం పాటుపడే నాయకుడే కాకుండా మానవతావాదిగా ఆయన చేసే సేవ కార్యక్రమాలు ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నాయని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం రూరల్ బీఆర్ఎస్ నాయకులు పేరం వెంకటేశ్వర్లు గొడ్డేటి మాధవరావు వాకాదని కోటేశ్వరరావు పాల్వంచ రాజేష్ బానోత్ కృష్ణ శీలం రవికుమార్ ఏపూరి తరుణ్ మేకల ఉదయ్ కుమార్ ఆలకుంట వెంకటేష్ డి ఎల్లయ్య పి ఎల్లయ్య డి.బాబు పి.లక్ష్మయ్య జి.వెంకటేష్ కళ్లెం సీతయ్య ఎరపుల రాజా ఏడుకొండలు తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# భూ భారతి సదస్సు



**మిర్యాలగూడ ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని ఎస్వి గార్డెన్స్ లో మిర్యాలగూడ మండలం, పట్టణ స్థాయి భూ భారతి అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్టు తహసీల్దార్ ఎన్.హరిబాబు బుధవారం విలేఖరులకు తెలిపారు. సదస్సులో మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, నల్లగొండ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ్ అమిత్ పాల్గొంటారని తెలిపారు. భూభారతి గురించి అధికారులు పూర్తి స్థాయిలో వివరిస్తారని తెలిపారు. మిర్యాలగూడ పట్టణం, మండలానికి చెందిన రైతులు, రైతు సంఘాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా సదస్సుకు ముందు ప్రజాపాలంలో ఇంటి స్థలాల కోసం దరఖాస్తు చేసుకున్న మిర్యాలగూడ మండలం లక్ష్మీపురం గ్రామస్థులకు ఇంటి స్థలాల పంపిణీ ఉంటుందన్నారు. లక్ష్మీపురంలో దారిద్ర్య రేఖకు దిగువనున్న 60 మందికి ఇళ్ల స్థలాల పట్టాలను ఎమ్మెల్యే బిఎల్ఆర్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ లు పంపిణీ చేస్తారని తెలిపారు.

# ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణి

**మిర్యాలగూడ ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ అర్బన్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడిల పిల్లలు, ఈ టీచర్లు, ఆయాలకు వేసవిలో ఎండ దెబ్బకు గురి కాకుండ ఉండేందుకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్నామని ప్రాజెక్టు ఆఫీసర్ రేఖల మమత తెలిపారు. బుధవారం విలేఖరులతో మాట్లాడుతూ వచ్చిన ఓఆర్ఎస్ ప్యాకెట్లు ఆయా అంగన్వాడిలకు అందజేసినట్టు ఆమె తెలిపారు. పిల్లలకు ఎలా అందించాలనే విషయంలో అవగాహన కల్పించామన్నారు. మిర్యాలగూడ ప్రాజెక్టు పరిధిలో 16 అంగన్వాడి టీచర్స్ పోస్టులు, 60 హెల్పర్స్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆమె తెలిపారు. మిర్యాలగూడ మండలంలోని దుబ్బతండా, సుబ్బారెడ్డిగూడెం - 2, తులసి తండా - 2, చక్రాంతండా, ఉట్ల పల్లి - 1, భళునాయక తండా, ఎర్రావులపాడు, రాయినిపాలెం - 2, కేష్యతండ, పచారీగడ్డ, పొట్టేగానితండా, జాగ్రాంతండా,




లక్ష్మీపురం, లోత్యతండా, మిర్యాలగూడ పట్టణంలో సీతారాంపురం -2, బంగారిగడ్డ- 1ఖాళీగా ఉన్నాయన్నారు. ఖాళీగా ఉన్న పోస్టుల విషయాన్ని ఉన్నత అధికారుల నివేదించామని ఆమె తెలిపారు. ప్రభుత్వం నిర్ణయిస్తుందని ఆమె తెలిపారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలి

**అక్షిత న్యూస్, వేములపల్లి:**



వరంగల్ జిల్లా ఇల్కతుర్తి ఎక్స్ రోడ్డు వద్ద ఈ నెల 27 న జరిగే బారత రాష్ట్ర సమితి రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆ పార్టీ జిల్లా నాయకులు కట్టా మల్లేష్ గౌడ్ కోరారు. బుధవారం వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామంలో మిర్యాలగూడ మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ బహిరంగ సభ పోస్టర్లను ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను విస్మరించిందన్నారు.రాష్ట్ర ప్రజలకు కాంగ్రెస్ పరిపాలనపై పూర్తి వ్యతిరేక వచ్చిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్టాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసి నెంబర్ వన్ గా తీర్చిదిద్దిన ఘనత కెసిఆర్ కే దక్కిందన్నారు. మళ్లీ కెసిఆర్ ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారన్నా రు. ఈ కార్యక్రమంలో శెట్టిపాలెం పిఎసిఎస్ చైర్మన్ నక్క శేఖర్, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పెద్దపంగా సైదులు,పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాత్రగడ్డ రాజగోపాల్ రావు, ధూపాటి సందీప్, నక్క శ్రీధర్,రాము, చిరుమర్రి నాగయ్య, కట్టా వెంకటయ్య, ఎర్రబెల్లి చంటి, కట్యూరి వేణు, తంగేళ్ల సైదిరెడ్డి, చిరుమర్రి ప్రభాకర్, చెంచు, దికొండ నరేష్, పోలే శ్రీను, కోల సైదులు, బంటు రాము, కోదాటి దుర్గాప్రసాద్, కట్టా విక్రం తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేద వికలాంగుల కుటుంబాన్ని పరామర్శించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం జిల్లా ఎదులాపురం మున్సిపాలిటీ ఎదులాపురం పరిధిలోని వెంకటాద్రి నగర్ నందు నిరుపేద వికలాంగురాలు గత కొంత కాలం క్రితం కింద జారిపడి కాలు ఫ్రాక్చర్ అయి ఇబ్బంది పడుతున్న విషయం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ దృష్టికి రాగ వెంటనే స్పందించి వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించారు.అలాగే వారికి వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ ఎల్లా వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చి మనోధైర్యం కల్పించారు.

# బి ఆర్ ఎస్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్సి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఇటీవల కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న ఖమ్మం జిల్లా సింగరేణి మండలం వెంకటియా తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాస్కర్ నాయక్ ను పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని నిమ్స్ డైరెక్టర్ కు వారి యొక్క ఆరోగ్య పరిస్థితిని వివరించి ట్రీట్మెంట్ నిమిత్తం ఎల్ఓ %శ్రీ%సి ఇస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ మంగీలాల్ రావూరి శ్రీను ముత్యాల వెంకటప్పారావు అడపా పుల్లారావు బత్తుల శ్రీను బానోత్ రాందాస్ జూపల్లి రాము పిల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పీఎంశ్రీ ఎంపిపిఎస్ పాఠశాల వార్షిక దినోత్సవం.

**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి.**

నేరేడుచర్ల మండలం సోమవరం గ్రామంలో ఘనంగా పాఠశాల వార్షిక దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఎల్ లక్ష్మయ్య. మాట్లాడుతూ... పీఎం నరేంద్ర మోడీ ప్రవేశపెట్టిన పి ఎం శ్రీ ఎం పి పి ఎస్ స్కీం వలన విద్యార్థులకు కావలసిన వసతి గృహాలు ,కంప్యూటర్లు, క్రీడా వస్తువులు, అన్ని రకాల సదుపాయాలు ప్రభుత్వ స్కూళ్లలో ఉన్నాయని, ఇంకా స్కూల్ ని అభివృద్ధి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో పిల్లలు చక్కటి నృత్య ప్రదర్శన ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. సత్యనారాయణ రెడ్డి, కాంప్లెక్స్ హెచ్ఎం .శ్రీనివాసరావు,ఏపీ టీఎస్ చైర్మన్ కృష్ణ కుమారి, జడ్పీహెచ్ఎస్ సోమవరం హెచ్ఎం శ్రీనివాస్,పాఠశాల ఉ పాధ్యాయులు డి నాగయ్య,ఆర్ .జైహింద్, బి. అంజయ్య, అనూష,ౖ పదీప్,గ్రామ పెద్దలు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సెలవుల్లోనూ పంతుళ్లు బడిబాట పట్టాలి

## బత్తుల లక్ష్మారెడ్డి

**మిర్యాలగూడ, ఏప్రిల్ 23 అక్షిత ప్రతినిధి :**

వేసవి సెలవుల్లోనూ ఉపాధ్యాయులు స్వచ్ఛందంగా బడిబాట పట్టాలని మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కోరారు. మిర్యాలగూడ నియోజకవర్గ పరిధిలోని ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులతో బుధవారం వర్చువల్ (జూమ్ )మీటింగ్లో మాట్లాడుతూ ప్రభుత్వం బడిబాట షెడ్యూల్ ఇవ్వనప్పటికీ గత వారం రోజులుగా విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లకుండా గ్రామాలలో ఇల్లిల్లు తిరుగుతూ తల్లిదండ్రులను ఒప్పించి నమోదు చేయిస్తున్నందున ఉపాధ్యా యులందరికీ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఇదే స్ఫూర్తితో అంగన్వాడిల నుండి ఐదు సంవత్సరాలు నిండిన విద్యార్థుల జాబితా సేకరించి ప్రాథమిక పాఠశాలలో చేర్పించడం ఐదవ తరగతి పూర్తయిన విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ఉన్నత పాఠశాలలో చేర్పించే విధంగా ఉపాధ్యాయులందరూ బాధ్యత వహించాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ బృందాలుగా ఏర్పడి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి ప్రభుత్వం కల్పిస్తున్ సదుపాయాలు ఆధుని వసతులు డిజిటల్ తరగతులు, కంప్యూటర్ ల్యాబ్లను వివరించి నమోదు చేయించాలని పేర్కొన్నారు. జూన్ మాసంలో ప్రభుత్వం ద్వారా అధికారికంగా నిర్వహించబడే ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ అందరూ ఉపాధ్యాయులతో మమేకమై పాఠశాలల బలోపేతానికి చేయూతనందిస్తామని తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని 29 ఉన్నత పాఠశాలలో సాయంత్రం పూట అదనపు తరగతులు నిర్వహించుటకు దాతల సహకారంతో వాలంటీర్లను ఏర్పాటు చేసి విద్యార్థుల అభ్యసనాభివృద్ధికి తోడ్పాటునందిస్తానన్నారు. నిరుపేద అట్టడుగు వర్గాల విద్యార్థులు మాత్రమే ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నారని ఉపాధ్యాయులందరూ ఉద్యోగ బాధ్యతతో పాటు సామాజిక బాధ్యతగా స్వీకరించి వారి జీవితాలలో వెలుగులు నింపాలని ఉన్నత ప్రమాణాలతో విద్యనందించి సమాజానికి ఉపయోగపడే పౌరులుగా తయారు చేయాలని అదే బిఎల్ఆర్ ఆకాంక్ష అని పేర్కొన్నారు. కార్యక్రమంలో మండల విద్యాధికారులు ఎం బాలాజీనాయక్, బుక్య లక్ష్మణ్ నాయక్, పాల్గొన్నారు.

# ఉగ్రవాదుల దిష్టిబొమ్మ దగ్ధం

**కొవ్వొత్తులతో ప్రదర్శన**

**అక్షిత న్యూస్,మాడ్గులపల్లి:**



జమ్ము కాశ్మీర్ లో ఉగ్రవాదుల దాడుల్లో మృతి చెందిన వారి ఆత్మలకు శాంతి చేకూరాలని, బిజెపి మండల అధ్యక్షులు ఇటికాల జాన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం మంగళవారం మాడ్గులపల్లి మండల కేంద్రంలో కొవ్వొత్తుల తో ప్రదర్శన చేపట్టారు. అనంతరం పార్టీ శ్రేణులతో కలిసి నార్కట్ పల్లి- అద్దంకి రహదారి పై ప్రదర్శన నిర్వహించి ఉగ్రవాద దిష్టి బొమ్మను దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకట్ రెడ్డి, హాజరై మాట్లాడుతూ అమాయక పర్యాటకుల మీద ఉగ్రవాదమూకలు దాడి చేయడం ఉగ్రవాదసంస్థల పిరికిపంద చర్యగా అభివర్ణించారు. శాంతి భద్రతలకు విఘాదం కలిగించే ఉగ్రవాద సంస్థలపై తక్షణమే చర్యలు తీసుకోని ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతోరూపుమాపలని ఉగ్రవాద సంస్థలు ఎక్కడ ఉన్నా వెతికి వెతికి స్థావరాలపై దాడి చేసి ఉద్రవదాం లేకుండా చేయాలన్నారు. భారతీయ జవాన్లు తక్షణ చర్యలు తీసుకొని ఉగ్రవాదుల చేతుల నుంచిదేశాన్ని కాపాడాలని అయన పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కౌన్సిల్ సభ్యులు బొమ్మకంటి నరసింహ, నాయకులు రాంరెడ్డి, దాసరి యాదగిరి, దారమల్ల నాగరాజు, గురుస్వామి, శ్రీనివాస్ రెడ్డి, వెంకట్ రెడ్డి,గంగరాజు,ప్రభాకర్ గౌడ్,బూత్ అధ్యక్షులు సైదులు, వెంకటరెడ్డి,శ్రీనివాస్ రెడ్డి, పాల్గొన్నారు.